Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

సత్యనారాయణమూర్తి, యం.

తూర్పుగోదావరి జిల్లా భూగోళము

ఏలూరు, 1929

Record no. 817

Satyanārāyaṇamūrti, Yaṃ.

Tūrpugōdāvari jillā bhūgōḷamu

Ēlūru, 1929

Record no. 817

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

సత్యనారాయణమూర్తి, యం.
తూర్పుగోదావరి జిల్లా భూగోళము : మొదటిభాగము / యం.
సత్యనారాయణమూర్తి.- ఏలూరు : వేంకట రాం అండ్ కో., 1929.
v. <1 > ;19 cm.
Record no. 817

Satyanārāyaṇamūrti, Yaṃ.
Tūrpugōdāvari jillā bhūgōḷamu : modaṭibhāgamu / Yaṃ.
Satyanārāyaṇamūrti.- Ēlūru : Vēṅkaṭa Rāṃ aṃḍ Kō., 1929.
v. <1 > ;19 cm.
Record no. 817

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:

తూర్పుగోదావరి జిల్లా భూగోళము

మొదటిభాగము

669
14444

చరిత్ర 817

1210

GEOGRAPHY
OF
THE EAST GODAVARY DIST.

తూర్పుగోదావరిజిల్లా భూగోళము.

BY

M. SATYANARAYANA MOORTY GARU, B.A., L.T.,
Deputy Inspector of Schools,
and
Secretary, Dist. Educational Council, East Godavary,
COCANADA.

26 AUG 1929
MADR...

102

PUBLISHERS:

VENKATA RAM & CO.,

ELLORE.

1929.

తూర్పుగోదావరిజిల్లా భూగోళము.

యస్. సత్యనారాయణమూర్తిగారు, బి.ఏ.,యల్.టి.,
డిప్యూటీఇనస్పెక్టర్ ఆఫ్ స్కూల్సు,
సెక్రటరీ, డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ కౌన్సిలు, తూర్పుగోదావరిజిల్లా,
కాకినాడ.

పబ్లిషర్సు:
వేంకటరామ్ అండ్ కో.,
హెడ్డాఫీసు:—ఏలూరు.

రామా పవర్ ప్రెస్, ఏలూరు.

1929.

కాపీరైటు.] [వెల 0—4—0.

విషయసూచిక.

మొదటిభాగము.

1. భూమి-దాని ఆకారము, పరిమాణము.
2. సూర్యుడు.
3. రాత్రింబగళ్ళు, కాలములు, ఋతువులు.
4. చంద్రుడు, నక్షత్రములు.
5. మేఘములు, వర్షము.
6. గాలి, నీరు.
7. దిక్కులు, మూలలు.
8. ప్లాను, స్కేలు, పటము.
9. ఖండములు, మహాసముద్రములు.

రెండవభాగము.

1. ఎల్లలు, విభాగములు.
2. మిట్టపల్లములు
3. కొండలు.
4. నదులు; ఏళ్ళు
5. కాలువలు.
6. శీతోష్ణస్థితి; వర్షము.
7. పంటలు.
8. ఖనిజములు.
9. వృత్తులు; పరిశ్రమలు.
10. ఎగుమతులు, దిగుమతులు.
11. రాకపోకలకు మార్గములు.
12. జనులు, భాషలు, మతములు.
13. పరిపాలనము.
14. ముఖ్యపట్టణములు, గ్రామములు కాకినాడ తాలూకా.
15. రామచంద్రపురము తాలూకా.
16. అమలాపురము తాలూకా
17. రాజోలు తాలూకా.
18. రాజమహేంద్రవరము తాలూకా
19. పెద్దాపురము తాలూకా.
20. పిఠాపురము జమీను.
21. తునిజమీను.
22. ముఖ్య తాలూకాలు.

పరీక్షప్రశ్నలు.

1 వ అనుబంధము—పటములో ఆట.
2 వ అనుబంధము—జ్ఞాపకముంచుకొనవలసిన అంశములు.
3 వ అనుబంధము—తాలూకాలు, గ్రామసంఖ్య, జనసంఖ్య.

INTRODUCTION

The importance of Geography as a subject of school instruction is increasingly realised by educationists in all countries. It is regarded as a fit subject for specialised study in college classes. It has been recently included among the compulsory subjects of the revised S. S. L. C. scheme. This inclusion is hailed everywhere as a welcome change. It restores Geography to its rightful place in the curriculam of Secondary Education. It points to a deep conviction that no scheme of general education can be complete without a knowledge of the earth as the abode of man. Henceforward, geography will be taught from class 4 to form VI of every High School-not perfunctorily as before, but with due attention ; not for relaxation between 'paying subjects, but for its own human interest. There will be a great demand for suitable books in the vernaculars written on modern lines. The responsibility to meet this demand lies on specialists. My aim is only to bring out a Primer useful for the IV Standards of Elementary and 4th classes of Secondary Schools in the East Godavary District. I have endeavoured to follow the principles of regional treatment, to arouse interest and to provoke thinking. With these objects, exercises

for practical work, excursion trips, and test questions have been interspersed in the book.

Part I deals with such simp'e phenomena, as are necessary for a proper understanding of the subject proper in Part II.

The whole course consists of 30 topics which may be finished in about 60 or 70 lessons. Recoko-ning at the rate of 2 periods per week or 8 per month, there are ordinarily 72 periods per year alloted to geography. This will more than suffice to finish the course and to drill it also.

How for I have succeeded in my aim, it is for the teachers and the pupils to Judge.

COCANADA, 22—7—29.

M. Satyanarayanamurty.

తూర్పుగోదావరి జిల్లాభూగోళము.

మొదటి భాగము.

1. భూమి, ఆకారము; పరిమాణము:—

బాలులారా! మనము భూమిపై నివసించుచున్నాము కదా! ఈ భూమి ఏ ఆకారముగ నున్నదో ఎరుగుదురా?



మీ యూరివెలుపలికిబోయి ఒక గుట్టమీద నిలుచుండి కనుచూపుమేర చూడుడు. అది ఎట్లు కన్పడును? బల్లపఱుపుగ నున్నట్లగపడును. ఎక్కడచూచినను, ఎంతదూరము పోయినను భూమి బల్లపఱువుగ నున్నట్లు కనబడును. తిప్పలు గుట్టలుగల చోట్ల కొంచెము ఎత్తుగనుండును. గుంటలు, చెఱువులుగల చోట్ల పల్లముగ నుండును. అంతియకాని

మొత్తముమీద భూమి చదునుగ నున్నట్లుండును. కాని పెద్దలును, తెలిసినవారును భూమి అట్లు లేదని చెప్పెదరు. వారు అనేక ఋజువులను బట్టి అది నారింజ పండువలె గుండ్రముగ నున్నదని కనిపెట్టిరి. ఆ ఋజువులేవో చూతము.

ఒక పెద్ద దళసరి అట్టను దీసికొని బల్లపై నుంచుము. అప్పుడు అట్ట బల్లవలెనే సమమట్టముగ నుండును. పిమ్మట రెండు అంగుళముల ఎత్తుగల ఒక చిన్న బొమ్మను దీసికొని అట్టయొక్క వెడల్పు అంచుమీద నిలబెట్టి రెండవ వెడల్పంచువద్ద కన్ను ఉంచి బొమ్మకేసి చూడుము. అపుడు బొమ్మయొక్క పాదములు మొదలుకొని తలవరకు అన్ని భాగములును స్పష్టముగ కన్పడును. తరువాత అట్టక్రింద ఒక ఇటుకబెడ్డ పెట్టి, వెడల్పు అంచులు పైకి లేచిపోకుండ నొక్కి పట్టుము. అవుడు అట్ట మధ్య ఎత్తుగను వెడల్పంచుల కేసి పల్లముగను ఉండును. బొమ్మను ఒక అంచుమీద నిలబెట్టి రెండవ అంచుదగ్గఱ కన్ను ఉంచి చూడుము. ఈమారు కంటికి బొమ్మ కన్పడదు. బొమ్మను మెల్లగ కంటికేసి జరుపుము. అప్పుడు మొదట తలయును, పిమ్మట కడుపును తరువాత కాళ్ళును కన్పడును. అట్లే బొమ్మను వెనుకకు జరుపుచు పొమ్ము. కొంతదూరమున కాళ్ళు కన్పడవు. మరి కొంతదూరమున కడుపు కన్పడదు. తరువాత తలమాత్రమే కన్పడి తుదకు బొమ్మ అంతయు కన్పడకపోవును.

ఎందువలన ? అట్టవంపుగ నున్నపుడు, దాని వంపు అడ్డము వచ్చినందున మొదట బొమ్మలో కొంతభాగమును, తరువాత బొమ్మయంతయును కంటి కగపడలేదు. అట్ట చదునుగ నున్నపుడు అడ్డు ఏదియులేదు. కనుక బొమ్మ

ఎక్కడనున్నను కంటికి పూర్తిగ కన్పడెను. పటము చూడుము ఈ ఆటలో నేర్చికొన్న అంశము జ్ఞాపకముంచు కొనుము. సముద్రతీరమున నిలబడి దూరమునుండి ఓడలు వచ్చుట కొందరు బాలురు చూచిఉందురు. అపుడు మొట్ట మొదట తెరచాపకొయ్య పైకొనమాత్రము అగపడును. కొంత సేపటికి తెరచాప అంతయు కంటబడును. రాను రాను ఓడయొక్క అడుగుభాగము కూడ కన్పడును. ఆరీతిగనే



ఒడ్డునయున్న ఓడ సముద్రములోనికి పోయినకొలది, మొదట

ఓడయొక్క అడుగుభాగము కనబడదు. పోనుపోను తెరచాప కొయ్య కన్పడదు. తుదకు ఓడ అంతయు మరుగైపోవును. పటము చూడుము. ఈఋజువునుబట్టి భూమి వంపుగలిగి ఉండవలెనని తేలుచున్నదిగదా!

మరియొక ఆట. ఒకగుండ్రని రబ్బరు బంతిని దీసికొనుము. దానిపై సుద్దకణికతో ఒకచుక్క పెట్టుము. ఆ చుక్కనుండి తిన్నగా నొక గీతను గీయుచు పొమ్ము. కొంతసేపటికి ఆగీత నీవు మొదలు పెట్టిన చుక్కవద్దకే తిరిగి వచ్చును. ఎందువలన? బంతి గుండ్రముగా నున్నది కాబట్టి అట్టితిన్నని గీతను ఒక బల్లమీద గీసినయెడల, బయలుదేరిన చుక్కదగరకు ఎప్పటికిని రాదు. ఈ ఆటలో నేర్చికొనిన అంశమును జ్ఞాపక ముంచుకొనుము.



ఒక నారింజ పండుమీద ఒక చిన్న కన్నమున్నది అనుకొనుము. అందుండి ఒకచిన్న చీమ బయలుదేరి సూటిగా పోవుచున్నదనుకొనుము. అట్లు పోగాపోగా ఏమగును? చీమ తన కన్నమునకే తిరిగివచ్చి చేరును. ఎందుచేతను? నారింజ పండు గుండ్రముగా నున్నందున పటము చూడుము. ఈ అంశము జ్ఞాపకముంచుకొనుము. కొందరు నావికులు సముద్రముమీద ప్రయాణములు చేయుచు పోగా పోగా అనేక దేశములుదాటి, రెండు మూడు నెలలకు తిరిగి బయలుదేరిన స్థానమునకేవచ్చి చేరిరట. ఈసోదా పెక్కుసార్లు చేసిరట. ఈ రోజులలో చాలమంది డబ్బుకలవారు ఈ ప్రదక్షిణము చేయుచున్నారు. దీనినిబట్టి భూమి గుండ్రముగ ఉండి ఉండవలెనని స్పష్టమగుచున్నది. ఇది మరొక ఋజువు.

ఆకాశములో దిరుగుచున్న సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు గుండ్రముగనున్నట్లు మనము చూచుచున్నాము. వానివలెనే భూమియు గుండ్రముగనే ఉండునుగాని మరొక ఆకారముగ నుండుననుటకు వీలులేదు. గోళి, నారింజపండు, పంపరపనస, కాలిబంతి ఇవి చిన్నగోళములు. భూమి ఒక పెద్ద గోళము. నారింజపండు అడ్డుకొలత 3 లేక 4 అంగుళములు ఉండును. భూమియొక్క మధ్యకొలత రమారమి 7900 మైళ్లు. నారింజపండుయొక్క చుట్టుకొలత $9\frac{1}{2}$ మొదలు $12\frac{1}{2}$ అంగుళములు. భూమియొక్క చుట్టుకొలత రమారమి 25,000 మైళ్లు.



పటము చూడుము. ఈకొలతనుబట్టి భూమి ఎంత పెద్దగోళమో కొంచెము ఊహించుకొనుము.

ప్రశ్నలు.

1. భూమి గుండ్రముగా నున్నదనుటకు రెండు ఋజువులు చెప్పుము.
2. భూమిలోపల ఇవతలనుండి అవతలకు గొయ్యిత్రవ్విన యెడల దాని లోతు ఎంత ఉండును ?
3. ఒక ప్రయాణీకుడు గంటకు 50 మైళ్ళ చొప్పున పోవుచు భూమిని చుట్టి వచ్చుటకు ఎన్నిరోజులు పట్టును ?

సాధకము.

మీ గ్రామము దగ్గఉన్న కంకర రోడ్డుమీదకు షికారుపోయి దాని ప్రక్కనుండు ఫర్లాంగురాళ్ళను చూడుము.

రాతికి రాతికి మధ్యను ఎన్నిగజముల దూరము ఉన్నదో కొలువుము. ఆరోడ్డుమీద నడచి పోవుచు ఎన్ని ఫర్లాంగులు ఒక మైలు అయినది కనిపెట్టుము.

2. సూర్యుడు.

మన యిండ్లలో రాత్రులందు దీపములు వెలిగించుకొందుము. దీపములు చీకటిని బోగొట్టి వెలుతురు నిచ్చును. ఆవెలుతురులో మనము వస్తువులను జూడగలుగు చున్నాము. ఒకచోటనుండి మరొక చోటికి బోగలుగుచున్నాము. మన పనులను జేయగలుగుచున్నాము. అట్లే ప్రపంచమంతకును సూర్యుడు ఒక పెద్ద దీపము. అతడు మండుచున్న ఒక గొప్ప గోళము. ఆతని మంటలవెలుగు కిరణములుగ మన భూమి మీద పడుచుండును. ఈ వెలుగును మనము ఎండ లేక సూర్యకాంతి అనుచున్నాము. కాలుచున్న ఇండ్లదగ్గర నిలుచున్నప్పుడు మన ఒంటికి వేడి తగులును. ఎందునలన ? మంటలనుండి వెలుతురేగాక వేడిమికూడ అన్ని ప్రక్కలకు వ్యాపించును. అట్లే సూర్యగోళమునుండి వేడిమియు, వెలుతురును భూమిమీదకు వచ్చుచున్నవి. ఆకాశమున సూర్యుడు లేనియెడల మనమెట్లుందుమో ? ప్రపంచమంతయును చీకట్లు క్రమ్మివేయును. మనుష్యులు జీవించలేరు. జీవజంతువులు బ్రతుకలేవు. చెట్లు చేమలు పెరుగవు. కావున సమస్త జీవరాసులకును వృక్షజాతులకును సూర్యకాంతియే ప్రాణాధా

రము. రాత్రింబగళ్ళు సూర్యుని వలననే ఏర్పడుచున్నవి. మూడు కాలములును ఆరు ఋతువులును సూర్యుని వలననే కలుగుచున్నవి. మేఘములు, వర్షములు సూర్యకిరణముల వలననే, కలుగుచున్నవి.

నిద్రనుండి లేచిన వెంటనే సూర్యకాంతి లేనిచో మనస్సునకు ఉత్సాహముండదు. బుద్ధి పనిచేయదు. ఈ అన్ని కారణముల వలనను కొందరు సూర్యుని దైవముగ ఎంచి నమస్కరింతురు. ఆరోగ్యము చెడినవారు సూర్యనమస్కారములు చేయుదురు.

సూర్యబింబమును మనము చూడలేము. కాని ఉదయమున గాని సాయంకాలముగాని ఊరిబయట నిలుచుని చూచినయెడల సూర్యుడు ఒక ఎఱ్ఱని బింబమువలె కనిపించును. అట్లుకాన్పించినను, సూర్యుడు మన భూమికన్న చాల రెట్లు పెద్దగోళము రమారమి 10 లక్షల భూములు కలసిన, ఒక సూర్యుడంత గోళము అగునని తెలిసినవారు చెప్పుదురు. మరియు మనకు సూర్యుడు 928 లక్షల మైళ్ళదూరమున నున్నాడని శాస్త్రజ్ఞులు కనిపెట్టిరి. ఆకాశమున ఎగురుచున్న ఒక గ్రద్ద మనకు చిన్నపిట్టవలె కనబడును. అట్లే మనకు మిక్కిలి చాలదూరమున నుండుటచే, సూర్యుడు చిన్న గోళమువలె కన్పడును. కాని నిజముగ భూమికన్న చాలాపెద్ద గోళము. పటము చూడుము. అందు భూమికిని సూర్యునకును లావులోగల తారతమ్యము గన్పఱచబడినది.

3. రాత్రింబగళ్ళు, కాలములు, ఋతువులు:—

ప్రతిదినము ఆకాశమున సూర్యుడు ఎట్లు తిరుగుచుండునో బాలురందరు చూచియే ఉందురు. ప్రొద్దుననే సూర్యుడు తూర్పున ఉదయించును. తరువాత క్రమక్రమముగ ఆకాశముపైకి ఎక్కి మధ్యాహ్నమునకు నడినెత్తిమీదకు వచ్చును. పిమ్మట క్రమముగ పడమటకు వాలి సాయంకాలమున అస్తమించును. మరునాడు తిరిగి తూర్పున ఉదయించుట, నడినెత్తికి ఎక్కుట, పడమరను అస్తమించుట జరుగును.

రోజురోజును ఈ మూడుపనులు ఇట్లే జరుగుచుండును. ఇది చూచి మనము సూర్యుడు తూర్పునుండి పడమరకు భూమి చుట్టు తిరుగునని అనుకొందుము. కాని నిజమది కాదు. సూర్యుడు స్థిరముగ ఒక్కచోటనే ఉండును. భూమి తనచుట్టు తాను బొంగరమువలె పడమరనుండి తూర్పునకు చాల వేగముగ దిరుగుచుండును. మనము కూడ భూమిమీదనే ఉండుటచే మనకీ సంగతి తెలియుటలేదు. ఎట్లనగా, మనము రైలు బండిలో పడమరనుండి తూర్పుకేసి ప్రయాణము చేయుచున్నామనుకొనుము. అప్పుడు వెలుపలనున్న చెట్లు, స్తంభములు తూర్పునుండి పడమరకు గబగబ పరుగెత్తుచున్నట్లు కనబడును. నిజముగ పరుగెత్తుచున్నవి చెట్లా? కాదు రైలు బండి. అందులో కూర్చున్నందున మనము కూడ రైలుబండితోపాటు వేగముగా పోవుచున్నాము.

కాని మనకు చెట్లు పరుగెత్తు చున్నట్లగపడును. ఆవిధముగనే నిజముగతిరుగుచున్నది భూమి. భూమియు. దానిపైనున్న మనుష్యులును పడమరనుండి తూర్పువైపునకు తిరుగుచున్నారు. కాని మనకు సూర్యుడు తూర్పునుండి పడమరకు పోవుచున్నట్లుఅగపడును. భూమితనచుట్టు తానుతిరుగుటవలన ఏమి కలుగుచున్నదో చూతము. ఒక చీకటిగదిలో మూలను ఒక దీపము ఉంచుము. దానికి దూరముగ ఎదుటి మూలను ఒక గ్లోబు నుంచుము. గ్లోబుమీద సుద్దతో ఒక చుక్కను

గుర్తించుము. గ్లోబులోని సగము భాగము వెలుతురులో నుండును. రెండవ సగము చీకటిలో నుండును. చుక్క వెలుతురులోనికి వచ్చునట్లు గ్లోబును త్రిప్పుము. కొంతసేపు అది వెలుతురులో నుండును. తరువాత చీకటిలోనికి పోవును. మరల వెలుతురు లోనికివచ్చును. తిరిగి చీకటిలోనికి పోవును. ఆకాశములో జరుగుచున్నదికూడ నిదియే. దీపమే సూర్యుడు. గ్లోబు, భూమి, చుక్క ఒకఊరు. చుక్క వెలుతురులోనికి వచ్చునప్పుడు, ఆ ఊరిలో సూర్యోదయము అయినదన్నమాట. చుక్క దీపమునకు ఎదురుగ వచ్చినప్పుడు మిట్టమధ్యాహ్నము అయినది. చుక్క సూర్యునికి దూరమై చీకటిలోనికి పోనున్నపుడు సాయంత్రమయినది. చుక్క దీపమునకు ఆవలప్రక్కకు పోయినపుడు రాత్రి అయినది. భూమి గుండ్ర



ముగ నున్నది కనుక ఒక సగమునకు పగలు అయినపుడు రెండవ సగమునకు రాత్రి అగును. తిరిగి ఈ సగమునకు పగ

లైనపుడు ఆ సగమునకు రాత్రిఅగును. ఇట్లు భూమి తనచుట్టు తాను బొంగరమువలె తిరుగుటచేత రాత్రింబగళ్లు ఏర్పడు చున్నవి. పటము చూడుము. ఒకరాత్రి ఒక పగలు కలసిన కాలమును ఒకరోజు అనుచున్నాము.

భూమి తనచుట్టు తాను తిరుగుటయేగాక, సూర్యుని చుట్టుకూడ తిరుగుచున్నది. ఒక్కసారి సూర్యునిచుట్టు తిరిగి వచ్చుటకు ౩౬౫ రోజులు పట్టును. ఈ కాలమును ఒక సంవత్సరము అనుచున్నాము. దీనిని 12 భాగములుచేసి ఒక్కొక్క భాగమును ఒక నెల అనుచున్నాము. సంవత్సరము పొడవునను కాలము ఒక్కరీతిగ నుండదు. నాలుగునెలలు ఎండలు ఎక్కువగ నుండును. ఈకాలము ఎండకాలము. తరువాత మరి నాలుగు నెలలు వర్షములు కురియును. ఈ కాలము వానకాలము. మిగిలిన నాలుగు నెలలు చలివేయును. ఇది చలికాలము. ఎండకాలములో కొంచెము పగటి ప్రొద్దెక్కువ. రాత్రిప్రొద్దు తక్కువ. చలికాలములో పగలు కొంచెము తక్కువ. రాత్రిహెచ్చు. ఇంతియగాక ప్రతి కాలమునందును నాలుగు నెలలును ఒకేరీతిగ నుండవు. మొదటి రెండు నెలలును ఒక విధముగను, మిగిలిన రెండు నెలలును కొంచెము భేదముగను ఉండును. అందువలన ఒక్కొక్క కాలము రెండు ఋతువులు అయినది. ఇట్లు మూడు కాలములును 6 ఋతువులుగ విభజింపబడినవి. వీనిపేళ్ళు వసంతఋతువు, గ్రీష్మ

ఋతువు, వర్షఋతువు, శరదృతువు, హేమంతఋతువు, శిశిరఋతువు. ఈ ఋతుధర్మములను ప్రపంచజ్ఞాన పాఠములలో బాలురు నేర్చియే యుందురు.

ఈ వేర్వేరు కాలములు, ఋతువులు ఎట్లు కలుగుచున్నవి. భూమి సూర్యునిచుట్టు తిరుగుటలో ఇవి ఏర్పడుచున్నవి. ఈవిషయములు పై తరగతులలో పూర్తిగ నేర్పబడును.

4. చంద్రుడు నక్షత్రములు:—

మనకు పగటిపూట సూర్యునివెలుతురు వచ్చుచున్నది. రాత్రి చంద్రుని వెలుతురు వచ్చుచున్నది. సూర్యకాంతిని ఎండ అందుము. చంద్రుని వెలుగును వెన్నెల అందుము. ఎండ వేడిగానుండును. ఒక్కొక్కప్పుడు భరించలేనంత తీక్ష్ణముగ నుండును. కాని వెన్నెల అట్లుకాదు. అది ఎప్పుడును చల్లగను సంతోషకరముగను ఉండును. ఈ తేడా ఎట్లు వచ్చినది ? సూర్యుడు మండుచున్న ఒక పెద్ద గోళమని మనము ఇదివరకే నేర్చికొంటిమి. ఆమంటల వలన ఎండ వెచ్చగ నుండును. చంద్రుడు చల్లనిగోళము. అతనికి సొంత వెలుగులేదు. సూర్యకాంతి మన భూమిమీద పడునట్లుగానే, చంద్రునిమీద కూడ పడును. ఆకాంతి అక్కడనుండి మన భూమిమీదకు చెదరును. వెలుతురు కిరణములు చెదరుటకు రెండు దృష్టాంతరములు కలవు. ఎండలో ఒక అద్దము పెట్టి

ఏటవాలుగ పట్టుకొనుము. అద్దముమీద ఎండపడి కొంత వెలుతురు మనగదిలో ప్రవేశించును. గది తలుపులు కిటికీలు మూసివైచి ఒకచిన్న కన్నముగుండా అద్దముమీది వెలుతురును రప్పింపుము. అప్పుడు ఆ వెలుతురు గోడమీదపడును. దాని సహాయముతో మనము కొన్ని వస్తువులను జూడగలుగుదుము. మనము చీకటిరాత్రులందు ప్రయాణము చేయునప్పుడు బండిప్రక్కనున్న చెట్లు రాళ్లుకనబడవు. అంత, హఠాత్తుగ దూరమునుండి మోటారుకార్లు ఎదురుగ వచ్చుట తటస్థించును. వాని దీపముల వెలుతురు మనబండి మీదను, చెట్లమీదను, రాళ్ళమీదనుపడి అన్ని వస్తువులును బాగా కనబడును.

అట్లే చంద్రునికి స్వయంప్రకాశము లేకపోయినను సూర్యుని వెలుతురు ఆ గోళముపైబడి మన భూమిమీదకు చెదరి వచ్చుచున్నది. అట్లు చెదరి వచ్చుటలో దాని వేడి తగ్గిపోయినది. చంద్రుడు భూమికంటె చాల చిన్నగోళము. చంద్రునికంటె భూమి 50 రెట్లు పెద్దదని కనిపెట్టిరి. భూమి సూర్యునిచుట్టు తిరుగుచున్నట్లుగానే చంద్రుడు భూమిచుట్టును తిరుగును. భూమి ఒక్కసారి సూర్యుని ప్రదక్షిణము చేసి వచ్చుటకు 365 రోజులు (సంవత్సరము) పట్టును. చంద్రుడు ఒక్కసారి భూమినిచుట్టి వచ్చుటకు 29½ రోజులు (రమారమి ఒకనెల) అగును. ఈకాలమును ఒకమాసము అనుచున్నాము.

భూమి సూర్యునిచుట్టు తిరుగుటలో కాలభేదము లేర్పడునని వెనుక పాఠములో నేర్చికొంటిమి. అటులే చంద్రుడు భూమిచుట్టును తిరుగుటలో అన్ని రాత్రులందును ఒకరీతిగ ప్రకాశింపడు. నెలకొకనాడు చంద్రుడు సూర్యునకును భూమికిని మధ్యగా వచ్చును. ఈ క్రిందపటము చూడుము.



అపుడు చంద్రునిమీద పడిన సూర్యుని వెలుతురు సూర్యునివైపే చెదరిపోవును. అందుచేత ఆరాత్రి చంద్రబింబము కనపడదు. ఆరోజే అమావాస్య. ఆ మరునాడు శుద్ధపాడ్యమి ఆరాత్రి ఒక సన్నని చంద్రవంక కనబడును. రోజురోజు చంద్రవంక పెద్దదగుచుండును. నాల్గవరోజున (శుద్ధచవితి) బింబములో నాల్గవ వంతును, 8 వరోజున (శుద్ధఅష్టమి) బింబములో సగమును కనబడును. 12 వ రోజున బింబములో ముప్పాతిక భాగము కనబడును. 15 రోజులగుసరికి పూర్ణబింబము కన్పడును. ఆ దినమే పౌర్ణమి.

ఆనాడు చంద్రుడు ఎక్కడుండునో పటములో తెలియును. ఈ 15 రోజులకు వెలుతురు పక్షము లేక శుక్లపక్షము



అని పేరు. ఇదిశుద్ధపాడ్యమితో ఆరంభించి పౌర్ణమితో అంత్యమగును. ఈ రోజులలో చంద్రుడు క్రమ క్రమముగ వృద్ధి నొందును. కనుక వృద్ధి చంద్రుడందురు. పౌర్ణమి వెళ్ళిన మరునాడు (బ. పాడ్యమినాడు) చంద్రబింబములో కొంచెము తగ్గికనబడును.

అటు తరువాత రోజురోజు చంద్రబింబములో కొంచెము తగ్గుచుండును. 4 వ రాత్రి (చవితి) నాల్గు వీసములు తగ్గి ముప్పాతిక బింబమే కన్పడును. 8 వ రాత్రి (అష్టమి) ఎనిమిది వీసములు లేక సగము తగ్గి సగము బింబము కన్పడును. 12 వ రాత్రి (త్రయోదశి) 12 వీసములు లేక ముప్పాతిక తగ్గిపోయి ఒకపాతిక మాత్రము కన్పడును. 15 రోజులకు సరికి బింబమంతయు మరుగైపోవును. ఈ పదునైదు దినములను "చీకటి పక్షము" లేక 'కృష్ణపక్ష' మందుము. బహుళ

పక్షమని మరొక పేరుకూడ గలదు. 15 వ రోజు అమావాస్య. ఆనాడు చంద్రుడు అసలేకన్పడడు. ఆ మరునాటినుండి క్రొత్తనెల ప్రారంభమగును. కృష్ణపక్షములో చంద్రుడు క్రమముగా తగ్గును. కనుక క్షీణచంద్రుడని పేరువచ్చినది.

ఆకాశమున సూర్యచంద్రులే గాక లెక్కలేని నక్షత్రములు కలవు. వీనికి చుక్కలని మరొక పేరు ఇవి రాత్రులందు మినుకు మినుకు మని ప్రకాశించును. వీనికి స్వంత వెలుగు కలదు. ఇవి చెప్పలేనంత చాల దూరముననున్నవి. అందుచేత వీటినుండి వెలుతురు మిక్కిలి కొంచెముగ వచ్చుచున్నది. ఈకొంచెము వెలుతురైనను ఉండుటచేతనే చంద్రుడులేని చీకటిరాత్రులందు మనము దారి తెలుసుకొనగలుగుచున్నాము. ఇవి పగలు కనబడవు. కాని ఆకసమున అసలే లేకపోలేదు. పగలు సూర్యుని పెద్దవెలుగులో వీటి చిన్న వెలుగు కన్పడుటలేదు. నక్షత్రములను గురించి శాస్త్రజ్ఞులు అనేక పరీక్షలుచేసి ఒక్కొక్క నక్షత్రము ఒక సూర్యుడనియు కొన్ని మన సూర్యునికంటెను చాల పెద్దవనియు గనిపెట్టిరి.

చూచితిరా! ఈసృష్టిలో ఎట్టి అద్భుతములున్నవో! మనభూమి 7900 మైళ్లు అడ్డుకొలత గలదన్నప్పుడు దాని లావు మనము ఊహించుకొనుట కష్టమయినది. దానికి కొన్ని లక్షల రెట్లుండు సూర్యుని లావుమనఊహాకే మించిపోయినది. ఇక బ్రహ్మాండమంతయు అట్టి సూర్యులతో నిండి ఉన్నదన్న

చో అది ఎంత ఆశ్చర్యము! ఈలెక్కలేని సూర్యులను పుట్టించి ఆకసమున ఆడించుచున్న దేవుని మహిమను ఎవరు తెలిసికొనగలరు?

5. మేఘములు, వర్షము:—

ఒక పళ్ళెములో నీరుపోసి వసారాలో నుంచుము. కొన్ని రోజులకు నీరు తగ్గిపోవును. మరికొన్ని రోజులకు పళ్లెము ఉత్తదగును. నీరంతయు ఏమైనది? ఒంటిమీద నీళ్ళు

పోసికొని గాలిలో నిలుచున్నపుడు కొంతసేపటికి నీరంతయు ఆరిపోవును. శరీరము ఎప్పటివలెనే పొడిగ అగును.

తడిబట్ట విప్పి ఆరవేసినపుడు, ఒకటి రెండు గంటలకు నీరు ఆరిపోవును. బట్టపొడిదగును.

ఈ మూడు దృష్టాంతములందును నీరేమగుచున్నది. ఆవిరిగా మారి గాలిలో కలసిపోవుచున్నది. నీడను గట్టిన తడిబట్ట ఆలస్యముగ ఆరును. ఎండలో గట్టిన బట్ట త్వరగా ఆరిపోవును. దీనినిబట్టి ఎండవేడికి నీరు వేగముగా ఆవిరి అగునని తెలియుచున్నది.

అన్నము ఉడుకునపుడు పైమూత తీసి చూడుము. తెల్లని పొగవంటిది పైకివచ్చును. కాగుచున్న డేగిసాపైని మూతతీసి చూడుము. అక్కడ కూడ తెల్లని పొగవంటిది పైకి లేచును. రెండు మూతలకును అడుగున నీటి బిందువులు అంటుకొని ఉండును. పొగవంటిది ఏమిటి? నీటిబిందువులెక్కడివి? కాగుచున్న నీటిపైనుండి నీరు ఆవిరిగా మారి పైకి లేచును. ఆ ఆవిరి మూతకు తగిలి చిన్న నీటిరేణువులగును. ఆరేణువులు ఒకదానితోనొకటి కలసి బిందువులగును. ఆబిందువులు మూతకు అంటుకొనును. మూతపైకి తీసినతోడనే, ఆవిరికి చల్లనిగాలి తగులును. అందువలన అది నీటి నలుసులుగ మారును. ఆనీటి నలుసులే పొగవలె కన్పడును.

ఈ పని మన భూమిమీద ఎల్లప్పుడును జరుగుచునే ఉండును. భూమిమీద చెఱువులు, కాలువలు, ఏళ్ళు, నదులు, సముద్రములు, ఎన్నోకలవు. వాటి పైభాగమందుండు నీరు

ఆవిరిగా మారి, గాలిలో కలియుచుండును. ఎండకాలమందు ఈ పని మరింత ఎక్కువగ జరుగును. ఇట్లు పుట్టిన ఆవిరి పైకి పోనుపోను, చలిగాలి తగిలి, చిన్నచిన్న నీటిరేణువులుగ మారును. మెత్తని దుమ్ము గాలిలో పైకి చిమ్మినయెడల ఆదుమ్మునందలి నలుసులు గాలిలో తేలునుగదా! అట్లే, ఆవిరి నీటిరేణువులుగ మారినపుడు, ఆనీటి నలుసులు గాలిలో తేలుచుండును. వాటి సముదాయమే మబ్బులేక మేఘము. మేఘము మీద గాలి గట్టిగ వీచినప్పుడు నీటినలుసులు దగ్గరగ చేరి బిందువులగును. ఈ బిందువులు గాలికంటె బరువు కనుక అవి చినుకులుగ భూమిమీద పడును. ఇదేవర్షము.

చూచితిరా! సూర్యుని వేడిమివలన నదులు, చెరువులు, సముద్రములు మొదలైన వానియందలి కొంత నీరు ఆవిరిగామారి, పైకిపోయి మేఘములై తిరిగి వర్షరూపమున మనకే వచ్చుచున్నది. ఎంతమురికి నీరైనను ఎంత ఉప్పునీరైనను అందలి చెడుపదార్థము గాని, ఉప్పుగాని ఆవిరితో కలసి వెళ్ళదు. స్వచ్ఛమైన నీరు మాత్రమే వాటినుండి వేరుపడి మనకు మంచినీరుగ వచ్చుచున్నది. ఇది ఎంత ఉపయోగకరమో చూచితిరా!

వర్షమువలన మనకు ఏమి లాభము? వర్షము పడినపుడు చెరువులు, నదులు మంచినీటితో నిండును. జంతువులును, మనుష్యులును త్రాగుటకు మంచినీరు దొరకుచున్నది.

వర్షములు కురియగానే గట్టినేల మెత్తపడి, పదునై మొక్కలు పెరుగుటకు అనుకూలమగును. అందువలన పంటలు పండును. మరియు ఎండకాలములో గాలిలో చేరినదుమ్ము వానకాలములో వర్షముతో కొట్టుకొనిపోయి గాలి శుభ్రపడును.

6. నది, ఏరు:—

వానలు బాగుగా కురిసినప్పుడు మీ ఊళ్ళలో ఏమి జరుగునో చూచిఉందురు. వర్షపునీరు కాలువలై వీధులలో ప్రవహించును. ఆనీరు రోడ్లమీదనుండు చిన్నచిన్న రాళ్లను మట్టిని కొట్టుకొని పోవును. రెండు మూడు వీధులలో పారు చిన్న కాలువలు కలిసి పెద్ద కాలువలు అగును.



ఈ రీతిగా కొండలమీద కురియు వర్షము క్రిందకు జారి చిన్న కాలువలగును. పెక్కు చిన్న కాలువలు కలసి పెద్ద కాలువ లగును. కొండ ప్రదేశములు ఏటవాలుగా ఉండును.

కనుక ఈ నీటికాలువలు చాల వడిగ ప్రవహించును. ఆ వేగములో కొండలమీది మన్ను, ఇసుక చిన్నరాళ్ళు సహితము కొట్టుకొని పోవును. ఈ ప్రవాహమునకు ఏరు అని పేరు. ఇది చాల పెద్దదయిన యెడల, దానిని నది అందురు. నదిలో ననేక చిన్న ప్రవాహములు ఆ ప్రక్కను ఈ ప్రక్కను వచ్చి కలియును. వీనికి 'ఉపనదు' లని పేరు. వీటినీరు నదిలో కలిసినకొలది నది ఒడ్లను కోసివేయుచు పోవును. ఒడ్లు విరిగి నదిలో పడుచుండును. నది వెడల్పు హెచ్చును. అందలి రాళ్ళరాపిడివలన నది లోతుకూడ ఎక్కువ అగుచుండును.

ఇట్లు చాలదూరము పోయిన తరువాత నది మైదాన ప్రదేశము గుండా పాఱి తుదకు సముద్రములో కలియును. నది సముద్రములో కలియు చోటుకు నదీముఖ ద్వారమని పేరు. మైదానమునందు వాలు తక్కువ. గనుక అక్కడనదికి వడి తక్కువ. వడి తగ్గుటవలన అందలి రాళ్ళు, ఇసుక, మన్ను నది అడుగునకు దిగిపోవును. ఈ విధముగ ఏటేట నదీ ప్రవాహములో కొట్టుకొనివచ్చు ఇసుక, మన్ను నదీ ముఖద్వారము దగ్గర నిలువ చేరుచుండును. ఇట్లు లంకలు ఇసుకదిబ్బలు ఏర్పడును. కొన్నాళ్ళకు ఈఇసుక దిబ్బలు చాల ఎత్తై, నదిని అడ్డగించును. అప్పుడు నది ఆదిబ్బల ప్రక్కనుండి పాయలై పోవును. పాయలమధ్య నేర్పడిన భూమి త్రిభుజాకారముగ ఉండును. ఇట్టిభూమికి 'డెల్టా' అని పేరు. ప్రతి

పెద్దనదికిని ముఖద్వారమువద్ద డెల్టా ఏర్పడును. పటములు చూడుము. పాయలలో లంకలు ఏర్పడును. ఈ లంకలు



వరదలలో మునిగిపోవును. నీరుతీసినతరువాత తేలుచుండును. డెల్టా భూములును, లంకలును చాల సారవంతమైనవి. ఏలననగా వీనిమీద ఏటేటను నదిలో కొట్టుకొనివచ్చు మెత్తని వండ్రు మన్ను పేరుకొనును. ఈ మట్టికి 'మెడిమన్ను' అని పేరు కూడ గలదు. అందు చాల నేలల సారముండును. కనుక మెడి వేసిన పొలములు చాల ఫలవంతము లగును. అట్టి పొలములలో సమస్తపంటలు పండును.

నదులవలన గలుగు ప్రయోజనము లేవి ? నదులలోని నీరు స్నానములకును, పానములకును ఉపయోగించును. కొన్ని నదులకు అడ్డముగ పెద్దరాతి గోడను కట్టుదురు. ఈ గోడకు 'ఆనకట్టు' అనిపేరు. దీనివలన నీరు సముద్రములో వృథాగా పడిపోకుండ ఆపుదల చేయబడును. ఆనీటిని కాలువల ద్వారా పొలములకు పాఱింతురు. ఆ పొలములు చక్కగ పండును. మరియు కాలువలోని నీరు వృథాగా సముద్రములో కలసిపోకుండ, వానికి అక్కడక్కడ 'లాకు' లు కట్టుదురు. ఆనకట్టలవలనను, లాకులవలనను నీరు వ్యర్థమైపోకుండ పొలములకు పనికివచ్చుటయే గాక, నీటియొక్కవడి తగ్గును. ఆ కారణమున పడవప్రయాణములు బాగుగ జరుగుటకు వీలగుచున్నది. వానిలో మనుష్యులును సరకులును ఒక ఊరినుండి మరొక ఊరునకు పోవచ్చును. ఇట్లు వర్తకము అభివృద్ధి అగును.

7. దిక్కులు, మూలలు:—

బాలులారా ! మీరు మీ తరగతిగదిలో కూర్చుని ఉన్నారు. మీ పలకలు ఎక్కడ ఉన్నవి? అని అడిగిన యెడల మాముందర ఉన్నవి అందురు. గోడ ఎక్కడ నున్నది? అని అడిగిన మా వెనుకవైపున ఉన్నది అందురు. అటులే, కుడిచేతి దగ్గర నున్న వస్తువును కుడివైపునను, ఎడమచేతి దగ్గర నున్న దానిని ఎడమవైపునను ఉన్నది అందురు.

మీ యింటిలో పశువుల పాక, నుయ్యి ఎక్కడ నున్నవి ? అని అడిగినపుడు, ఎడమ, కుడి, ముందు, వెనుక



అను గుర్తులతో చెప్పలేరు. వాటి దిక్కులను చెప్పుదురు. మనము ఇపుడు దిక్కులను గురించి నేర్చుకొందము.

దిక్కులను నిర్ణయించుటకు ఏదైన దూరముగానుండు వస్తువు కావలెను. అది అన్ని గ్రామములలోను కనిపించునట్టిదై యుండవలెను. అట్టి వస్తువు సూర్యుడు. ఇతడు ప్రొద్దునే ఒకే వైపున ఉదయించును. సాయంత్రము ఒకే వైపున అస్తమించును. ఉదయించువైపు (దిక్కు) తూర్పు అనుచున్నాము. అస్తమించువైపు (దిక్కు) పడమర అందుము. తూర్పుగ తిరిగి రెండుచేతులు చాచిన యెడల కుడిచేయి



చూపునది దక్షిణము, ఎడమచేయి చూపునది ఉత్తరము. ఈ విధముగ నాలుగు దిక్కులు ఏర్పడినవి.

ఎప్పుడును ఎఱుగని క్రొత్తయూరికి పోయినపుడు, అచట దిక్కులు ఎట్లు తెలియును ? ఆ యూరిలో ఏవైపున ప్రొద్దు పొడుచునో చూడుము. అది తూర్పుగదా ! దానికి ఎదురుగ నున్నది పడమర. వీనినిబట్టి ఉత్తర దక్షిణములను తెలిసికొనవచ్చును. ఒకదిక్కు మరొకదిక్కుతో కలియు చోటును మూలఅందురు. తూర్పు, దక్షిణము కలియు మూల ఆగ్నేయము. దక్షిణము, పడమర కలియు మూల నైరుతి. పడమరకు, ఉత్తరమునకు మధ్యనుండు మూల వాయువ్యము. ఉత్తరమునకు, తూర్పునకు నడుమనుండునది ఈశాన్యము. ఈ నాలుగుమూలల పేర్లు జ్ఞాపకముంచుకొనవలెను. అందుకు వాని మొదటి అక్షరములను గలిపి చదువుము. 'ఆ నై వా ఈ' అనుమాట అగును. తూర్పున మొదలుపెట్టి తిరిగి తూర్పునకు వచ్చువరకుగల మూలలను ఈ మాటవలన జ్ఞాపకముంచుకొన వచ్చును. ఈ పటము కూడ కొంత సహాయపడును.

సాధకములు:—మీ యిల్లు ఏ దిక్కునకు ఎదురుగ నున్నది ? మీ బడిగుమ్మము ఏ దిక్కునకేసి ఉన్నది ? మీ ఇంటిలోని నుయ్యి ఏదిక్కున లేక ఏమూలను ఉన్నది ? పశువులపాక ఎక్కడనున్నది? బడి యింటిలో వాయువ్య ఈశాన్య మూలలను ఏవికలవు ? తోటలో పూలమొక్కలు ఏదిక్కున

ఉన్నవి? మీ గ్రామమునకు చెఱువు ఏ దిక్కున లేక ఏ మూలను ఉన్నది? కాలువ ఏవైపున నున్నది? మీ గ్రామమునకు నైరుతి ఆగ్నేయమూలలను ఏవి కలవు?

8. ప్లాను, స్కేలు, పటము:—

భూగోళ పాఠములు నేర్చికొనుటకు పటములు చాల సాయపడును. కనుక మనము పటము నెట్లు గీయవలెనో గీసిన పటము నెట్లు చదువవలెనో నేర్చికొందము.

పుస్తకముయొక్క పటము గీయవలెనన్న, ఏమి చేయుదువు? పుస్తకమును పలకపైని మధ్యగ పెట్టి మూలకు మూల సరిగా నుండులాగున సర్ది నొక్కి పట్టుదువు. తరువాత పుస్తకపు అంచుల వెంబడిని పలకపుల్లతో నాలుగు అంచులను గీయుదువు. పిమ్మట పుస్తకమును తీసిన, పలక మీద కనపడునది పుస్తకపటము. అట్లే అగ్గిపెట్టి, సిరాబుడ్డి, రూపాయి వీని పటములను గీయవచ్చును. ఇవి పలకకంటె చిన్నవి. వీనిని పలకమీదపెట్టి పటములను గీయవచ్చును. కాని అన్ని వస్తువులు అట్లు ఉండవు. చదర, చాప, నల్లబల్ల ఇవి పలకకంటె పెద్దవి. వీని పటములు గీయుట ఎట్లు? చూతము. చదర పొడవు 2 అడుగులు అనుకొనుము. వెడల్పు రెండు అడుగులే ఉండును. ఈ పొడవు, వెడల్పు పలకమీద పట్టవు. కనుక ఆకొలతలను తగ్గించి గీయవలెను. 1 అడుగు పొడవునకు బదులుగ ½ అంగుళము గీత గీయుము.

అనగా ప్రతి అడుగునకు మూడేసి అంగుళముల గీత చొప్పున గీయుము. 2 అడుగుల పొడవును రెండు మూళ్ళు 6 అంగుళముల గీతగ గీయుము. వెడల్పుకూడ 6 అంగుళముల గీతయే. కనుక 6 అంగుళముల పొడవు వెడల్పు గల సమ చతురము వచ్చును. అది చదరయొక్క పటము. దీనిని "ప్లాను" అనియు అందురు. పిల్లలు కూర్చుండు వెదురుపేళ్ళ చాప 2 గజముల పొడవు అరగజము వెడల్పు ఉండునను కొనుము. దీని ప్లాను గీయుట ఎట్లు? ఒక గజమును 4 అంగుళములు చొప్పున తగ్గించుము. రెండు గజముల పొడవు ప్లానులో 2 × 4-8అంగుళముల గీత అగును. ఆరీతిగనే అరగజము వెడల్పు 4 అంగుళములలో సగము 2 అంగుళముల గీత అగును. ఇట్లు 8 అంగుళముల పొడవు 2 అంగుళముల వెడల్పుగల దీర్ఘచతురము వెదురుచాప ప్లాను అగును. ఇట్లుగీసిన ప్లాను, చాపప్లాను అసలుచదరనుఅసలుచాపనుపోలియుండును.

ఇట్లే నల్లబల్ల ప్లాను గీయవచ్చును. దాని పొడవు 4 అడుగులు, వెడల్పు 3 అడుగులు అనుకొనుము. 1 అడుగు 2 అంగుళములుగ తగ్గించుము. 4 అడుగుల ప్లానులో 8 అంగుళముల పొడవు అగును. 3 అడుగుల వెడల్పు ప్లానులో 6 అంగుళముల వెడల్పు అగును. 8 అం × 6 అంగుళముల దీర్ఘచతురము వచ్చును.

అది నల్లబల్ల ప్లాను. పిమ్మట బడిగది ప్లాను గీయుము. గదినేల పొడవు 5 గజములు వెడల్పు 3 గజముల 1 అడుగు

అనుకొనుము. గజములను అడుగులుగ మార్చిన, పొడవు 15 అడుగులును, వెడల్పు 10 అడుగులును అయినవి. ఈ రెండు కొలతలను 5 అను సంఖ్యచే సమముగ భాగించుము. 5 అడుగులకు 2 అంగుళములు చొప్పున (స్కేలు) తీసికొనుము. అట్లు 6 అంగుళముల పొడవు 4 అంగుళముల వెడల్పుగల దీర్ఘచతురము వచ్చును. అదే బడిగది ప్లాను.

బడిగదికి దిక్కులు గలవు. అట్లే దాని ప్లానునకు కూడ దిక్కులున్నవి. పలకను నీయెదుటను నిలువుగ నిలువబెట్టుము. దానిపై అంచు ఉత్తరము. క్రింది అంచు దక్షిణము. నీకుడివైపు అంచు తూర్పు. నీఎడముచేతివైపు అంచు పడమర. ఈ గుర్తులను జ్ఞాపకముంచుకొని ప్లానులు గీయుచుండవలెను. పలకకెటులో పటమునకును అటులే. బడియొక్క పొడవు ఉత్తర, దక్షిణములుగ నున్నది. అనుకొనుము. ప్లానునందును పొడవు ఉత్తర, దక్షిణములుగ నుండును. గది వెడల్పు తూర్పు పడమరగ నున్నది. ప్లాను నందును వెడల్పు ఆ దిక్కులుగ నుండవలెను.

అటు తరువాత గదిలోని వస్తువును ప్లానులో గుర్తించుట నేర్చుకొనవలెను. పంతులుగారి కుర్చి దక్షిణపు గోడ దగ్గర ఉన్నదనుకొనుము. ఆయన ఎడమప్రక్కను నైఋతి మూలను కావడిపెట్టె ఉన్నదనుకొనుము. ప్లానునందు ఆయన కుర్చీని, కావడిపెట్టెను సరియైన చోటులందు గుర్తింపవలెను.

ఈ సాధకమయిన పిమ్మట, బడి యింటి ప్లాను గీయవలెను. అందు అన్నిగదులను, వసారాలను, అరుగులను గుర్తించుట

ఒక బడి ప్లాను.

0 1 2

3½ అడుగులు.



అభ్యసింపవలెను. 1 మొదలు 5 వరకు అన్నితరగతులను గుర్తించవలెను. పటము చూడుము. మరియు తోటస్థలమును

కనపర్చవలెను. పిమ్మట మీ యింటి ప్లానును గీయుట అలవాటుచేయుము. అందు పరుండు గదులు, భోజనపుగది, వంటగది, సామానుగది, వసారాలు, దొడ్లు సరిగా కొలిచి వానిని ఒక స్కేలునకు తగ్గించి, ప్లాను గీయుము. అందు గదుల పేర్లు వ్రాయుము. దొడ్డిలోని నుయ్యి, గాదె, వడ్లపురి పాక మొదలైన వానిని ప్లానులో సరిగ గుర్తింపుము. తరువాత మీ గ్రామముయొక్క ప్లాను గీయుము. ముందుగ పంతులుతో కలసి గ్రామమంతయు ఒక్కసారి తిరిగి కావలసిన అంశములను గ్రహించుకొనుము. ఎన్ని వీధులున్నవి? అవి ఎన్ని దిక్కులుగ వ్యాపించినవి? చెఱువులు, కాలువలు, దేవాలయములు, బడులు, గ్రామసావడి, దుకాణములు మొదలైనవి ఎక్కడెక్కడ నున్నవో కనిపెట్టి చూడుము. పిమ్మట ఉపాధ్యాయుని సహాయముతో పటము గీయుము.

సాధకము.

ఈ ప్రక్కనున్న పటము అట్లు గీసినదే. దానిని బాగుగ చూచి చదువుము. [illegible] వీధులు ఎన్ని? ఏవి ఉత్తర దక్షిణములుగ వ్యాపించుచున్నవి? ఏవి తూర్పు పడమరగ వ్యాపించుచున్నవి? చెఱువులు ఏవైపున ఉన్నవి? బడులు, గ్రామసావడి, ఆలయములు, దుకాణములు, ఎక్కడ ఉన్నవి? ఆస్పత్రి, రామకోవెలలు, బియ్యపుమరలు, సత్రము, పోష్టాఫీసు, ఎక్కడ నున్నవి? నూతులు కాలువలు ఏదిక్కుల నున్నవి

9. ఖండములు, మహాసముద్రములు:—

మన యిల్లు, బడి, పొలము, గ్రామము వీనిని గూర్చి నేర్చుకొనుటకు వాని ప్లానులు గీసి, అందన్ని అంశములను గుర్తించుచున్నాము. అట్లే భూమినిగురించి నేర్చుకొనుటకు ఒక నమోనా గోళము కావలసియుండును. దీనిని ఇంగ్లీషున 'గ్లోబు' అందురు. మీ బడిలోని గ్లోబును దీసికొని పరిక్షింపుము. దానిలో కొంతభాగమందు మనుష్యులు, జంతువులు నివసింతురు. అదంతయు నేల. మిగిలినది నీటిప్రదేశము. నేలకంటె నీరు ఆక్రమించిన చోటు చాలఎక్కువ. నేల 1 వంతు, నీరు రమారమి 3. వంతులును ఉండును. ఈవంతులు పటమున గన్పఱచబడినది.



భూభాగమంతటను గల జనులు ఎన్నో కోట్లుందురు. వారిలో వేర్వేరు జాతులు, వేర్వేరు మతములు కలవు. వారి ఆచారములు, అలవాటులు తేడాగానుండును. ఈకారణమును బట్టి భూప్రదేశము 5 భాగములుగ (ఖండములుగ) విభజించిరి. అవేవన, ఆసియా, ఐరోపా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, అమెరికా. వీనిలో మొదటి నాలుగును తూర్పు సగమునందున్నవి. ఐదవది (అమెరికా) రెండవ సగమున నున్నది.

అటులే, నీటిభాగమును కూడను పసిఫిక్కు, అట్లాంటిక్కు, హిందూ, ఉత్తర, దక్షిణ మహాసముద్రములు అని 5 సముద్రములుగ విభజించిరి. ఈ ఐదును వేర్వేరు జలభాగములు కావు. అవి కలసియే యుండును. ప్రదేశములను బట్టి వాటికి వేర్వేరు పేర్లు వచ్చినవి.

ఒక గుండ్రని బంతిని సరిగ మధ్యనుండి కత్తితో కోసిన యెడల రెండు సగములు వచ్చును. వాటిని ఒకదాని ప్రక్కను మరొకటి పెట్టిన ఎట్లుండునో, అట్లే భూగోళమును రెండుసగములుగ విడదీసిన రెండు అర్ధగోళములు వచ్చును. వాటి రూపమే ఈ పటమున కన్పఱచ బడినది. అందలిఖండములను, సముద్రములను చదివి గుర్తింపుము. అన్నిటిలోను ఏ ఖండము పెద్దది ? ఏది చిన్నది ? ఏ సముద్రము పెద్దది ఏదిచిన్నది ?



మనమున్న దేశము ఆశియాఖండమందలి హిందూ



దేశము. దీనిని భరతవర్ష మనియు అందురు. ఇంగ్లీషున ఇండియా అందురు. పటము చూడుడు. మనలను పాలించు వారు దొరలు కదా ! వారుండునది ఐరోపాఖండమునందలి ఇంగ్లాండు దేశము. అది ఆఖండమునకు పడమటనున్న ఒక ద్వీపము.

ఐరోపాఖండము ఆశియాకు పశ్చిమముగ నున్నది. కనుక ఐరోపాఖండ నివాసస్థులను పాశ్చాత్యులు అని అందురు. ఇండియాకును ఇంగ్లండునకునుచాల దూరమున్నది. వారికి బుద్ధిబలము, ధైర్యము, చొఱవ చాల హెచ్చు. అందువలననే వారు అంతదూరము నుండి వచ్చి మనలను పరిపాలించు చున్నారు. మన చక్రవర్తిగారు ఇంగ్లండు నందుందురు. వారి తరపున ఒకరిని మన దేశమునకు పంపించి వారిద్వారా పరిపాలన చేయుచున్నారు. వీరిని 'వైస్రాయి' అందురు. వీరొక్కరును ఇంత దేశమును ఏలలేరు. కనుక ఇండియాను కొన్ని రాష్ట్రములుగ విభజించినారు. రాష్ట్రము నకు రాజధాని అని మరియొక పేరు కలదు. మనముండునది చెన్నపురి రాజధాని. పటము చూడుము. దీనికి అంతకు ప్రభువు గవర్నరు. వీరు చెన్నపురి యందుందురు. మన రాజధానిని తిరిగి 27 చిన్న భాగములుగ విభజించినారు. దీనికి జిల్లాలు అనిపేరు. ప్రతిజిల్లాకును ఒక అధికారి కలదు. ఆయనను కలెక్టరు అందురు. మనముండు జిల్లా తూర్పు



గోదావరిజిల్లా. దీనికీ పేరు ఎట్లు వచ్చి ఉండును? గోదావరి అను గొప్పనది ఈ జిల్లాగుండా ప్రవహించుచున్నది. ఆ నదికి జిల్లా తూర్పున నున్నది.

మన జిల్లానుగురించి చాల సంగతులు మనము ముందు పాఠములలో నేర్చుకొందుము.

సాధకము:—మంచి మట్టిని దీసికొని ఒక గ్లోబును తయారుచేయుము. దానిపైన, ఖండములను, మహాసముద్రములను గుర్తింపుము. నీటి ప్రదేశము అంతకును, నీలిరంగు పూయుము.

ప్రశ్నలు.

ఇండియా పటమును చూచి ఈక్రింది అంశములు కనిపెట్టుము? ఈదేశము ఏ ఆకారముగ నున్నది? ఇండియాలో ఎక్కడెక్కడ పర్వతములున్నవి? వాని పేళ్ళెవ్వి? నదుల పేళ్ళెవ్వి? మన రాజధాని ఇండియాలో ఏదిక్కున నున్నది? దాని ఆకారమెద్ది? అందు ప్రవాహములు నదులు ఎవ్వి? నదులు ఏదిక్కుగ ప్రవహించుచున్నవి? మనజిల్లా చెన్నరాజధానిలో నేవైపున నున్నది?

తూర్పుగోదావరి జిల్లా భూగోళము.

రెండవ భాగము.

1. ఎల్లలు, విభాగములు.

బాలులారా! జిల్లాపటమును బాగుగా పరిశీలింపుడు. అది మనజిల్లాయొక్క "ప్లాను" అనగాఅసలు కొలతలు చాల తగ్గించి సరియైన ఆకారము కనపరచిన పటము. ఈ పటమును జూడగనే ఏపక్షి జ్ఞాపకమునకు వచ్చును? అది కాళ్ళులేని కొంగవలెనున్నది. ఆయాకారమును పలకమీద గీయుట సాధకము చేయుడు.

పిమ్మట జిల్లాకు ఏదిక్కున ఏవిగలవో పటముచూచి చదువుడు.

ఉత్తరమున కొంతవరకు విశాఖపట్టణము జిల్లాయును, మధ్య మాగాణములును; తూర్పున విశాఖపట్టణము జిల్లాయును, బంగాళాఖాతమును; దక్షిణమున బంగాళాఖాతమును, పడమటి గోదావరిజిల్లాయును; పడమరను నిజాంరాజ్యమును, గోదావరినదియును ఉన్నవి.

జిల్లాలో చాలభాగము గోదావరికి ఒక్కప్రక్కనే ఉన్నది. ఒకడు నదిలోపడినీళ్ళు ప్రవహించు దిక్కుగాముఖము

పెట్టుకొని ఈదుచు వచ్చుచున్నా డనుకొనుము. వానికి ఏవైపున జిల్లా ఉండును? ఎడమవైపున. ఒక చిన్న భాగము మాత్రము కుడివైపున నుండును.

జిల్లాకంతకు పెద్దకలక్టరు అధికారి అని మనము వెనుక నేర్చికొని యుంటిమి. ఈజిల్లాలో రమారమి 2000 గ్రామము లున్నవి. వీరు ఈ అన్ని గ్రామములను పరిపాలించుదురు. అన్ని గ్రామములనుండి పన్నులు వసూలుచేయించి సర్కారు వారికి పంపుచుందురు. మరియు పొలముల సంబంధమైన అన్ని వ్యవహారములను చక్కపెట్టుదురు. ఈపని వీరొక్కరు చేయలేరు. అందువలన జిల్లాను 13 భాగములుగ విభజించిరి. వీనిలో 8 భాగములు పెద్దవి. వీనికి తాలూకాలని పేరు. 5 చిన్నవి. వీనికి డివిజనులని పేరు. తాలూకా అధికారికి తహసీల్దారు అనిపేరు. డివిజను అధికారి డిప్యూటి తహసీల్దారు. ప్రతితహసీల్దారును తన అధీనముననున్న గ్రామముల నుండి పన్నులు వసూలుచేయును. పొలములను తనిఖీచేయును.

పటమును చూచి తాలూకాలను డివిజనులను చెప్పుము. ముందుగ కొంగ ఆకారములో తల, మెడ, పరిశీలింపుడు. అందు నూగూరు, భద్రాచలము తాలూకా లున్నవి. రొమ్మున పోలవరం డివిజను, కడుపులో చోడవరము, ఎల్లవరం డివిజనులు, రాజమహేంద్రవరము, పెద్దాపురము తాలూకాలును; కాళ్లదగ్గర రామచంద్రపురం, కాకినాడ, రాజోలు,

తూర్పుగోదావరిజిల్లా.

అమలాపురము తాలూకాలును; తోకమీద పిఠాపురము, తుని డివిజనులును ఉన్నవి.

ప్రశ్నలు.

1. గోదావరి నదికి కుడివైపుననున్న భాగము పేరేమి?
2. ఎడమవైపున నున్న భాగములకు పేరొక్కనుడు?
3. నది సరిహద్దున నుండు తాలూకాలెవ్వి! డివిజనులెవ్వి?
4. సముద్రమును తాకుచుండు తాలూకాలెవ్వి? డివిజనులెవ్వి?
5. నదికిని సముద్రమునకును గూడ దూరముననుండు భాగములేవి?

2. మిట్టపల్లములు.

పటమును జూచినపుడు ప్రదేశమంతయు ఒకే మట్టముగ నున్నట్లగపడును. కాని నిజముగ నేల అటులుండదు. కొన్ని తావులు మెరకగను, కొన్ని తావులు పల్లముగను ఉండును. మన జిల్లాయొక్క ఎత్తుపల్లములు తెలిసికొనుటకు గోదావరినది వాలు కనిపెట్టవలెను. గోదావరి ఉత్తరమున వాయువ్యమూలనుండి, దక్షిణమున ఆగ్నేయమూలగ ప్రవహించి అక్కడ సముద్రములో పడుచున్నది. నీరెప్పుడును మెరకనుండి పల్లమునకు పారును గదా! దీనినిబట్టి సముద్రముండు తూర్పు దక్షిణములు పల్లమనియు, ఉత్తరమునకును పడమరకును పోను పోను మెరక అనియు తెలియుచున్నది. పటమును మరొకసారి పరీక్షించి చూడుము. అందు గొంగళి

పురుగులవంటి గుర్తులు కన్పడును. అవన్నియు కొండలు. ఈ కొండలు ఉత్తరమునను వాయువ్యమూలలను చాల ఎక్కువగ నున్నవి. దక్షిణమున చాల తక్కువగ నున్నవి.

మిట్టపల్లములను బట్టి ఈ జిల్లాను మూడు ముఖ్యభాగములుగ విభజింపవచ్చును. అవి ఏవనగా అడవి ప్రదేశము, మెట్టప్రదేశము, పల్లపుప్రదేశము.

నూగూరు, భద్రాచలము తాలూకాలును, పోలవరము, చోడవరము, ఎల్లవరం డివిజనులును ఈ ఐదును అడవి ప్రదేశములు. దీనిని మన్యపుప్రాంతము కూడ అందురు. ఇది చాలవరకు కొండలతోను, అడవులతోను నిండియుండును. ఎక్కడ చూచినను పెద్ద పెద్ద వృక్షములును, ఎత్తైన పర్వతములును కంటబడును. అచ్చటచ్చటపులులు, చిఱుతపులులు, మున్నగు అడవిజంతువులును సంచరించుచుండును. చిన్న చిన్న ఏరులు, వాగులు ప్రవహించుచుండును. గ్రామములు దూరము దూరముగా ఉండును. జనసంఖ్య తక్కువ. తరుచు చలిజ్వరములు వచ్చును. అక్కడకు పోయివచ్చినవారికికూడ మన్యపు జ్వరము తప్పదు. ఈ ప్రాంతమున మెరక వ్యవసాయము మాత్రము కొద్దిగ జరుగును.

మెట్టప్రదేశము:—ఇందు చేరినవి పెద్దాపురము, రాజమహేంద్రవరము తాలూకాలును; తుని, పిఠాపురం డివిజనులును. ఇక్కడినేల నదికన్నను సముద్రముకన్నను ఎత్తు.

అందువలన నీరెక్కదు. కనుక పల్లపుసాగుబడి తక్కువ. మెరకవ్యవసాయము ఎక్కువ. ఇచ్చట పంటలకు వర్షము, చెరువులు, ఏళ్ళు ఆధారములు.

పల్లపుప్రదేశము:—అమలాపురము, రామచంద్రపురం, కాకినాడ తాలూకాలు పల్లపు ప్రాంతము. వీనిలో మొదటి రెండును, గోదావరిపాయలమధ్య ఏర్పడిన డెల్టాభూమి. ఇందు వండ్రుమన్ను అధికముగ చేరియున్నది. మరియు పెక్కు కాలువలు కలవు. ఈ కారణముల వలన నివి మిక్కిలి సారవంతమైన ప్రదేశము. పంటలు సమృద్ధిగ పండును. ఎచ్చట జూచినను అరటితోటలు, పోకతోటలు, కొబ్బెరతోటలు కన్నుల పండువు జేయును. మిగిలిన రెండు తాలూకాలకును గోదావరి కాలువల ద్వారా నీటివసతులు చక్కగా ఏర్పరచి యున్నారు. అందుచే అక్కడి భూములు పల్లపువ్యవసాయమునకు అనుకూలముగ నున్నవి.

ప్రశ్నలు.

1. ఈ జిల్లాలో అడవులు యెక్కువగ నుండు తాలూకాలెవ్వి ?
2. డెల్టాలో నేతాలూకాలున్నవి ?
3. మెరకతాలూకాలును డివిజనులును ఏవి ?
4. పటమునుజూచి ఒక ప్రదేశముయొక్క వాలు యెట్లు తెలిసికొనవచ్చును ?

3. కొండలు.

చెన్నరాజధాని పటము చూచిన, తూర్పు తీరము పొడవునను కొండల వరుస కనబడును. వీనికి తూర్పుకనుమలు అని పేరు. ఈ కనుమలు మనజిల్లాలో కూడ వ్యాపించినవి. జిల్లాపటము చూచి ఏ తాలూకాలలో కొండలున్నవో చెప్పుము.

తునిడివిజనులోను, పెద్దాపురము తాలూకాలో ఈశాన్యమూలాలను కొన్ని కొండలున్నవి.

ఇవి ఎత్తైనవికావు. ఎల్లవరం, చోడవరం, పోలవరం డివిజనులలోను, భద్రాచలం తాలూకాలోను ఎత్తైన కొండలు కలవు. వీని ఎత్తు సరాసరిని 2500 అడుగులు. ఇవి గోదావరి నదికి ఇరుప్రక్కలను రెండున్నర మైళ్ళవఱకు పాపికొండలను పేరుతో వ్యాపించియున్నవి. అచ్చట గోదావరిమీద పడవ ప్రయాణము చేయువారికి ఆ పర్వతములు చూచుటకు ఎంతో రమ్యముగ నుండును. పాపికొండల మధ్య నదిమీద ప్రయాణము చేయునపుడు ఒకగండి తగులును. అచ్చట కొండలు దగ్గఱగ వచ్చి 200 గజముల ఎడము మాత్రముండును. ఆ గండిలో నది చాలవేగముగ ప్రవహించును. ధ్వని చేయును. అపుడు నావికులు మిగుల జాగరూకులై పడవలను మెలకువతో నడుపుదురు. ప్రయాణీకులు గండిదాటువఱకు చాల భయపడుదురు. దేవుళ్లకు మ్రొక్కుకొందురు.

ఈ కొండలలో మిక్కిలి ఎత్తైన పర్వతము 4480 అడుగులు. దానికి 'దుంకొండ' అనిపేరు. ఈ పాపికొండలమీద బైసనులను అడవిగేదెలున్నవి. అందువలన ఆ కొండలను బైసనుకొండలని కూడ పిలుతురు. వీనిమీదకు అప్పుడప్పుడు షికారీలు వేటకై పోవుచుందురు.

సాధకము:—బడిదొడ్డిలో వాలుగల ఒకస్థలము చూచి అచట వాయువ్య-ఈశాన్య దిశగ ఒక కాలువచేయుము. అందు నీరుపోసి ప్రవహింపజేయుము. ఒకచోట దానికి రెండువైపులను చిన్న నాపరాతి ముక్కలను గ్రుచ్చి పాపికొండల మధ్య నది పారుటను దృష్టాంతపఱచుము. ప్రవాహము సన్నమైనపుడు వేగము ఎట్లుండునో కనిపెట్టించుము.

---

4. నదులు; ఏళ్లు.

ఈజిల్లాలో ముఖ్యమైన నది గోదావరి. ఇది హిందూదేశమునందలి గొప్ప నదులలో నొకటి. పడమటి కనుమలలో త్రియంబకమను నొక పల్లెదగ్గర పుట్టుచున్నది. అక్కడ నుండి తూర్పుదిక్కుగ ప్రవహించి నైజాం రాజ్యములో ప్రవేశించును. ఇచ్చట కొన్ని ఉపనదులు వచ్చి కలియును. పిమ్మట తూర్పుకనుమలను జీల్చుకొని ఆగ్నేయ దిశగ మన

జిల్లాలో జొరబడును. ఇచట శబరి అను ఉపనది ఉత్తరమున నుండి ప్రవహించుచు కూనవరము దగ్గర గోదావరిలో కలియుచున్నది. అటుతరువాత పాపికొండల మధ్యను, పిమ్మట పోలవరము, రాజమహేంద్రవరము, ధవళేశ్వరము మీదుగను ప్రవహించుచు పోయి తుదకు బంగాళాఖాతములో పడుచున్నది. ఇది జీవనది. దీనిలో సంవత్సరము పొడవునను నీరుండును. ఈ నదియొక్క పొడవు 900 మైళ్లు. రానురాను నదియొక్క లోతు వెడల్పులు హెచ్చినవి. పోలవరము దగ్గర ఒక మైలు వెడల్పును, రాజమహేంద్రవరము వద్ద రెండు మైళ్ళును, ధవళేశ్వరమువద్ద రమారమి నాలుగు మైళ్ళును ఉండును. పాపికొండలు దాటిన తరువాత వాలు తక్కువైన మైదాన ప్రదేశముగుండ ప్రవహించును. కనుక అచ్చట నదికి వేగము క్రమముగ తగ్గును. ఈ కారణమున నిక్కడ నది నడుమను ఇసుకతిప్పలు, లంకలు ఏర్పడినవి. వీనిలో ముఖ్యమైనవి మహానందీశ్వరము, పట్టిసము. ఇవి పోలవరమునకు దిగువ నున్నవి. ఇవిగాక ధవళేశ్వరమువద్ద నదిలో 3 పెద్ద లంకలేర్పడినవి. వీనికి పిచికిలలంక, బొబ్బరిలంక, మద్దురులంక అని పేరు. ఇవి చాల ఎత్తుగ నుండుటవలన గోదావరి వీనిని తప్పించుకొని పారుటలో రెండు పాయలుగ చీలెను. ఒకటి గౌతమిపాయ, రెండవది వశిష్ఠ. ఈ రెండు పాయలలోను మరి కొన్ని లంకలేర్పడి తుదకు నది ఏడుపాయలై ఏడుచోట్ల సముద్రములో గలియుచున్నది.

గోదావరి పాయలు సముద్రములో పడుచోట్లకు సాగర సంగమములని పేరు. ఈపాయల మధ్యనున్న ప్రదేశమునకు డెల్టాఅని పేరు. ఈనదికి అడ్డముగ దుమ్ముగూడెము వద్దను ధవళేశ్వరము దగ్గరను సర్కారువారు రాతిగోడలను కట్టినారు. వీనికి ఆనకట్టలని పేరు. ధవళేశ్వరము ఆనకట్ట చాలపెద్దది. దీనిని కట్టించిన ఇంజనీయరు సర్ ఆర్థర్ కాటను అను నతడు గొప్ప బుద్ధిశాలి, ధైర్యసాహసములు కలవాడు. ఆనకట్ట పూర్తియగుటకు రెండు మూడేండ్లు పట్టెను. 10 లక్షలు రూపాయలు వ్యయమయ్యెను.

ఈ రెండు ఆనకట్టలవలనను గోదావరినీరు వృథాగా సముద్రములో కలిసిపోకుండ చాలవరకు ఆపివేయబడుచున్నది. అందువలన నదిలో నీరు నిలిచి రాజమహేంద్రవరమునుండి దుమ్ముగూడెము వరకును పడవల ప్రయాణములకు చాలఅనుకూలముగనున్నది. మరియు మన్యప్రాంతములందు దొరకు కలప, వెదురు, దిగువ తాలూకాలకు నది మీద దీసికొనివచ్చుటకు వీలు కలుగుచున్నది. ఇంతియ గాక అనకట్టలకు దిగువున కాలువలు త్రవ్వి వాటిగుండా పల్లపు తాలూకాలకు కావలసినంత నీరు పారించుచున్నారు. ఈ సదుపాయముల వలన డెల్టాభూములు చాలఫలవంతములై ఏటేట మంచి పంటలు పండుచున్నవి. అందువలన ప్రజలు సుఖపడుచున్నారు. సర్కారు వారికి పన్నులరూపమున చాల డబ్బు వచ్చుచున్నది.

చూచితిరా! సర్ ఆర్థర్ కాటనుగారు మనజిల్లాకు ఎంత గొప్ప ఉపకారము చేసినారో?

రాజమహేంద్రవరము దగ్గర నదిపైన నొక పెద్దరైలు వంతెన కట్టబడినది. దీనిమీద చెన్నపట్టణమునుండి కలకత్తాకును కలకత్తానుండి చెన్నపట్టణమునకును రైలుబండ్లు పోవుచుండును.

గోదావరి నది మిగుల పవిత్రమైనది. ఇందు స్నానము చేసిన పుణ్యము వచ్చునని హిందువులు నమ్మెదురు. అందుచేత ఈ నదియొడ్డున అనేక పుణ్యక్షేత్రములు ఏర్పడినవి. వీనిలో ముఖ్యమైనవి భద్రాచలము, పట్టిసము, కోటిలింగాలు, రాజమహేంద్రవరము, ధవిళేశ్వరము, కోటిపల్లి, అంతర్వేది.

ఈ నదిని శివుని జడలనుండి గౌతముడను మహర్షి భూలోకమునకు దెచ్చెనని పురాణములు చెప్పుచున్నవి. అందుచేత దీనికి గౌతమి అను మరొక పేరు గలదు. ఇది ధవిళేశ్వరము వరకును ఒకటే ప్రవాహముగ వచ్చెను. కనుక అంతవరకు నదిని అఖండ గౌతమి అందురు.

ఇదిగాక ఈ జిల్లాలో ఏలేరు అను మరొక చిన్న నదిగలదు. ఇది చోడవరము, ఎల్లవరము డివిజనులలోని కొండలమీద కురియు వర్షమువలన ఏర్పడుచున్నది. అది ముందు 3 ప్రవాహములుగబుట్టి తుదకు ఒక్కటైనది. ఈ యేరు పెద్దాపురం తాలూకా పిఠాపురం డివిజనులగుండా

ప్రవహించి సామర్లకోట కాకినాడ మీదుగా బోయి సముద్రమున గలియుచున్నది. దీని పాయలలో నొకదానికి గొర్రెకండె యనిపేరు. దీనికి అకస్మాత్తుగా వరదలు వచ్చుచుండును. వరదనీరు తగ్గినప్పుడు జనులు ఆవలకు ఈవలకు నడచిపోవు చుందురు. అట్లు పోవుచుండగా నొక్కొక్కప్పుడు హఠాత్తుగా వరదలువచ్చి పశువులు మనుష్యులు కొట్టుకొని పోవుట కలదు. అట్లు ఎందరో చనిపోయిరని వాడుక.

ఏలేటికి వడిఎక్కువ; లోతుతక్కువ. అందుచే నది ప్రయాణములకు పనికిరాదు. కాని దీనినుండిత్రవ్విన కాలువల వలన కొన్నిగ్రామములకునీటివసరులు ఏర్పడినవి. అచ్చట వరి చెఱకు విశేషముగా పండించుచున్నారు. ఏలేటిలో చాల సారవంతమైన మెదిమన్ను కొట్టుకొనివచ్చును. ఇది పొలములకు సత్తువ నిచ్చును. ఇట్టి పొలములుగల గ్రామములలో ముఖ్యమైనవికిర్లంపూడి, వీరవరము, దివిలి, విరవ, విరవాడ, తిరుపతి, చెదలాడ, గోనేడ, తామరాడ. ఇక్కడ పల్లపుపంటలు విశేషముగా పండును.

తునిడివిజనులో తాండవనదియను మరియొక చిన్నఏరు కలదు.

సలహాలు:—(1) బాలులారా! మీగ్రామసమీపముననున్న లాకు దగ్గరకుపోయి అది యెట్లు పనిచేయునో కనిపెట్టిచూడుడు.

(2) మీబడిదొడ్డిలో వాయువ్యమునుండి ఆగ్నేయములుగావాలు కూర్పరచి ఒక కాలువత్రవ్వి అందు నీరుపోసి చూడుడు. కాలువచివర

నొకగుంట త్రవ్వుడు. నీరు యెట్లుపోవునో చూడుడు. పిమ్మట గుంటకు కొంచెము యెగువున చిన్నరాళ్ళతో నొకయడ్డుగోడ యేర్పర్చుడు, దాని ప్రక్కలనుండి పిల్లకాలువలను త్రవ్వుడు. ఇప్పుడు నీరు యెట్లుప్రవహించునో చూడుడు.

5. చెఱువులు.

పల్లపు తాలూకాలకు కావలసినంత నీరు గోదావరి కాలువలవలన లభించుచున్నదని పై పాఠమువలన నేర్చుకొంటిమి. మెట్టతాలూకాలలో నేల ఎత్తుగనుక నీరెక్కదు. ఆకారణమున అచ్చట కాలువలులేవు. అక్కడి పొలములకు వర్షపునీరు ఆధారము. పెద్దాపురం తాలూకా పిఠాపురం డివిజనులలో ఏలేటి నీరు కొన్ని గ్రామముల కుపయోగించుచున్నది. ఇతరచోట్ల చెఱువులవలన పంటలు పండించుచున్నారు. ఈ చెరువులలోనికి వాగులనుండియు, గెడ్డలనుండియు నీరుపట్టును. ఇట్టిపంట చెఱువులు రాజమహేంద్రవరము తాలూకాలో చాలాగలవు. వానిలో పెద్దవి కొత్తపల్లి చెఱువు, కాపవరముచెఱువు, గణవరము చెఱువును. పెద్దాపురం తాలూకాలో లింగవర్తి చెఱువు మిక్కిలి పెద్దది. అది సుమారు 3 లేక చ॥ మైళ్ళుండును. దానిక్రింద రమారమి 4700 ఎకరములు సాగుబడి యగుచున్నవి. పిఠాపురం డివిజనులో మల్లవరం చెఱువుకూడ పెద్దదియే. దీనిక్రింద

రమారమి 1000 ఎకరములు ఊడ్చుదురు. పంటచెఱువులకు నలుదిక్కులందును తూములుండును. ఈ తూములకు తలుపులుండును. తలుపు తెఱచినప్పుడు కాలువలోనికి నీరు పాఱును. మూసినపుడు నీరు ఆగిపోవును.

ప్రశ్నలు.

1. మన జిల్లాలో ఏయేప్రాంతములకు ఎట్టి నీటివసతులు గలవు?
2. పెద్దాపురం తా॥ రాజమహేంద్రవరము తాలూకాలలో కాలువలులేక పోవుటకు కారణమేమి?

6. శీతోష్ణస్థితి-వర్షము.

సంవత్సరములో మూడు కాలములు కదా! ఆయా కాలములందు మన జిల్లాలో వేడి, చలి, వర్షము ఎట్లుండునో తెలిసికొందుము. మన్యపు ప్రాంతమందు దట్టమైన అడవులుండును. చెట్లఆకులు ఎండ తీక్ష్ణమును ఆపి నేలమీద సూర్యకిరణములు పడకుండ చేయును. అందుచేత వేసవి కాలములో అంత ఎక్కువ వేడిఉండదు. వర్షాకాలముల అక్కడి కొండలు మేఘముల నడ్డుకొనును. కొండలు లేనిచోట నైనను అడవులలోని చల్లగాలికి మేఘములు చల్లబడును. అందుచేత ఏజెన్సీ ప్రదేశములలో వర్షము లెక్కువ కురియును. శీతకాలమందు చలి అధికము. నవంబరు డిశంబరు నెలలందు అక్కడి జనులకు తఱచు చలిజ్వరములు వచ్చును.

మెట్ట తాలూకాలలో వేసవియందు వేడియెక్కువ. చలికాలమునందు చలి ఎక్కువ. వానకాలమునందు వానలు ఎక్కువ.

డెల్టా ప్రదేశము వరి పొలములతోను, చెఱకుతోటలతోను, కొబ్బరితోటలతోను నిండి ఉండును. ప్రతి గ్రామము చుట్టును పొలములలో నీరు నిల్వయుండును. ఈ నీరు కొంత భూమిలోనికి ఇంకును. కనుక ఎండకాలములో అంత ఎక్కువ వేడి ఉండదు. అదియునుగాక, సముద్రము సమీపమున ఉండును. కాబట్టి వేసవిలో సముద్రపుగాలి వీచి ఎండ వేడి తగ్గును. చలికాలములో రాత్రులందు సముద్రము పై నుండి కొద్దిగ వెచ్చనిగాలి వీచును. ఈ కారణములవలన వేడిమి, చలికూడ మితముగా నుండును. కనుక ఈప్రాంతములు నివాస యోగ్యములు.

ప్రశ్నలు.

కాకినాడకును పెద్దాపురమునకు శీతోష్ణస్థితిలో ఏమి భేదమున్నది? అందుకు కారణమేమి ?

---

7. పంటలు.

ఈ జిల్లాలో వేర్వేరు భాగములలో వేర్వేరు నేలలున్నవి. నేలనుబట్టియు, నీటివసతినిబట్టియు పంటలు పండును.

మన్యపుతాలూకాలలో అడవులు, కొండలు ఎక్కువ. వ్యవసాయము తక్కువ. కొన్నిచోట్ల కొండల దిగువునను కొండల ప్రక్కను అడవిచెట్లను నరికి కోయవాండ్రు జొన్నలు కొఱ్ఱలు పండింతురు. మరియు పోలవరం, బల్లవరం అడవులలో చింతపండు, కుంకుడుకాయలు, షికాయి, ఇండుగ కాయలు, ముషిణిగింజలు, కరక్కాయలు, తేనె, మైనము సమృద్ధిగా దొరకును. భద్రాచలము అడవులలో వెదుళ్ళును, టేకు, ఏగిస, మద్ది మొదలగు కలపచెట్లును పెరుగును. అడవులలో పనికివచ్చు చెట్లను ఎవరి యిష్టమువచ్చినట్లు వారు కొట్టుకొనుటకు వీలులేదు. అక్కడ సర్కారువారి అడవి ఇలాకా ఉద్యోగస్థులుండి కనిపెట్టి చూచుచుందురు. వీరిపై అధికారులు తనిఖీచేయుచుందురు. వారి అనుమతి మీదగాని ఏ సరకును దెచ్చి అమ్ముటకు వీలులేదు.

పల్లపు తాలూకాలలో నీటిసదుపాయములు ఎక్కువ. మరియు నేల చాలభాగము ఒండ్రుమట్టితో కూడియుండును. కాకినాడతాలూకాలో కొన్నిచోట్ల గరపనేలకూడ కలదు. కనుక ఆ ప్రాంతమందు వరి, చెఱకు అధికముగ పండును. రామచంద్రపురం తాలూకాలో వరి, చెఱకు విశేషముగ పండును. అమలాపురం, రాజోలు తాలూకాలలో వరి, చెఱకు మాత్రమే గాక అరటితోటలు, కొబ్బెరతోటలు, పోకతోటలు గూడ పెరుగును. గోదావరి లంకలలో పొగాకు

విశేషముగ పైరగుచున్నది. దీనికి లంకాకు అని పేరు. ఇది చాల శ్రేష్ఠమైనది. ఇది ఐరోపాఖండమునకు గూడ ఎగుమతి చేయబడుచున్నది. మెట్టతాలూకాలలో నీరు అక్కరలేని మెరక పంటలు పండును. వీనిలో ముఖ్యమైనవి జొన్నలు, చోళ్ళు, కంది, పెసర, మినుము, సెనగ, అనుము, బొబ్బర, ఉలవ, మిర్చి. కొన్ని గ్రామములలో ఏలేటి ఆధారమువలనను చెఱువులవలనను వరి, చెఱకు కూడ పండింతురు. ఇట్టి గ్రామములు పిఠాపురం డివిజనులోను పెద్దాపురము తాలూకాలో నున్నవి. మరియు రాజమహేంద్రవరము, పెద్దాపురము తాలూకాలలో కొంచెముగ పసవు పండును.

---

8. ఖనిజములు.

భూమిలోనుండి త్రవ్వగా దొరకు పదార్థములకు ఖనిజములని పేరు.

భద్రాచలము తాలూకా, పోలవరం డివిజనులలో రాతిసిబొగ్గు గనులున్నవని కనిపెట్టిరి. అవి త్రవ్వి చూడగా ఇంజనులకు పనికివచ్చునట్టి బొగ్గు దొరకలేదు. పెన్సళ్ళలో వాడబడునట్టి సీసమునకు గ్రాఫైట్టని పేరు. ఇది ఒక విధమైన నల్లని గట్టిబొగ్గు. ఇది భద్రాచలము, పోలవరం, చోడవరం డివిజనులలో దొరకును. ఈ ప్రాంతమందు కొన్నిచోట్ల ఇనుప గనులు ఉన్నవి.

అభ్రకపు రాళ్ళు పోలవరం డివిజనులో దొఱకును. ఇండ్లకు పనికివచ్చు రాళ్ళు, కంకర, కడియము, ధవళేశ్వరము, పెద్దాపురము, చోడవరము ప్రాంతములందును, తుని, పిఠాపురం డివిజనులందును దొఱకును.

---

9. వృత్తులు, పరిశ్రమలు.

వ్యవసాయము:—ఈ జిల్లాలో చాలమంది జనులకు వ్యవసాయము ముఖ్యవృత్తి. భూములు కలవారు కొందరు స్వయముగ సాగుబడి చేయుదురు. మరికొందరు రైతులకు ముక్తాలకు పాలికి, శిస్తునకు ఇత్తురు. లేనివారు ఇతరుల పొలములు కవులుకు తీసికొందురు. నీరసులును బీదలును ఊడ్పులు, కోతలు, నూర్పులు వగైరా కూలిపనులుచేసి జీవింతురు.

నేతపరిశ్రమ:—దీని తరువాత బట్టలనేత పెక్కుమందికి జీవనము నిచ్చును. ఈ వృత్తివలన బ్రతుకువారు దేవాంగులు, సేనాబత్తులు, పట్టుసాలీలు, పద్మసాలీలు. పిఠాపురము డివిజనులోని ఉప్పాడ, కొత్తపల్లి, మూలపేట అను గ్రామములందు ఈ కులస్థులు వేలకొలది కలరు. వీరు సన్న నూలు బట్టలను రకరకముల జల్తారుబట్టలను నేయుదురు. ఇవి ఇతర

జిల్లాలకుకూడ ఎగుమతి అగుచుండును. ఉప్పాడ బట్టలన్న దేశమందంతటను గౌరవము కలదు. పొలములందు పనిలేని రోజులలో కొందరు రాట్నములమీద నూలువడికి జీవింతురు. ముతక నూలుబట్టలకు కాకినాడ తాలూకాలోని తమ్మవరమును, రాజోలు తాలూకాలోని తాటిపాక, జగ్గన్నపేటయును, అమలాపురం తాలూకాలోని ముక్కామల, బండారులంకయును ప్రసిద్ధి. ఇవిగాక తుని, పెద్దాపురము, రాజమహేంద్రవరములలో గూడ నూలుబట్టలు నేయుదురు.

కొన్ని యేండ్లక్రిందట రాజమహేంద్రవరము నందును, పెద్దాపురమునందును, పెద్దపట్టు ఫ్యాక్టరీలు బయలుదేరినవి. వీనిలో మంచి అందమైన పట్టుచీరలు, పట్టుపంచెలు, పట్టు కండువాలు, చొక్కా గుడ్డలు, కోటుగుడ్డలు తయారు చేయుచున్నారు.

నూలుబట్టలకు రంగులువేయుట, అంచులద్దుట, గొల్లపాలెము, కాకినాడ, చామర్లకోట, రాజమహేంద్రవరములలో విస్తారముగ జరుగుచుండును. దుమ్ముగూడెములో చాలమంది స్త్రీలు లేసులల్లి జీవనము చేయుదురు.

లోహ పరిశ్రమ:—పిఠాపురములో కంచనులు కంచు చెంబులు పోయుదురు. కాకినాడ, పెద్దాపురము, రాజమహేంద్రవరములలో ఇత్తడిపాత్రలు విస్తారముగ తయారగుచుండును. ధవళేశ్వరమునందు ఇనుప పెట్టెలు, ఇతర ఇనుప

సామానులును చేయుదురు. రాజమహేంద్రవరములో అల్యూమినియం సామానులు అధికముగ చేయుదురు. బంగారు, వెండినగలు, వెండిపాత్రలు, పెద్దగ్రామములందును పట్టణములందును కంసాలులు తయారు చేయుదురు.

ఇతరవృత్తులు:—డెల్టా తాలూకాలలో వ్యవసాయము గాక ఇతరవృత్తులలో ముఖ్యమైనవి ఏవనగా, గానుగాడి కొబ్బెరనూనెదీయుట, కొబ్బెరపీచుతో త్రాళ్ళు పేనుట, కొబ్బెర దినుసులమ్ముట. పెద్దాపురం, రామచంద్రపురం తాలూకాలలో చెఱకుతోటలు పెరుగును. కనుక ఆ గ్రామములందు చెఱకుబెల్లము అధికముగ తయారుచేయుచుందురు. ఈ బెల్లమును శుభ్రపరచి పంచదారను తయారుచేయుటకు సామర్లకోటలో నొక పెద్ద ఫ్యాక్టరీ కలదు. ఇది ప్యారీ కంపెనీవారిది. ఇక్కడ తయారైన పంచదార చాలచోట్లకు పంపబడును. రాజమండ్రిలో ఈమధ్య కాగితములు తయారుచేయుటకు పెద్ద యంత్రములను దెప్పించి గొప్ప ఫ్యాక్టరీ కట్టిరి. మన్యపు ప్రాంతములందు కొండపోడులలో కొద్దిగ మెఱకవ్యవసాయము చేయుదురు. కొందరు కోయవాండ్రు వేటవలన జీవింతురు. మరికొందరు వెదుళ్ళు, కలప తెప్పలపైని గోదావరిమీద నడిపించి వెల్లడి గ్రామములకు తీసికొని పోవుదురు. మరికొందరు ఏలేశ్వరము, గోకవరము సంతలకు అడవి సరకులను గొని పోయి అమ్ముకొని జీవింతురు.

ప్రశ్నలు.

1. ఈజిల్లాలో పట్టువస్త్రములు ఎక్కడ నేయుదురు ?
2. కంచుచెంబులకు, అద్దములకు, అల్యూమినియం పాత్రలకు ప్రసిద్ధికెక్కిన ఊళ్ళెవ్వి ?
3. సామర్లకోటలో పంచదార ఫ్యాక్టరీకట్టుటకు కారణమేమి ?

10. ఎగుమతులు, దిగుమతులు.

ఈ జిల్లాలో ధాన్యము విస్తారముగ పండును. ఇక్కడి జనుల తిండికిపోను చాల ఎక్కువ మిగులును. అది బియ్యము చేయబడి ఇతర జిల్లాలకును, ఇతర దేశములకును, ఎగుమతి అగుచున్నది. అట్లే ప్రత్తి, ఆముదాలు, పొగాకు వేరుసెనగ బెల్లము మొదలైనవి కాకినాడనుండి ఇతర దేశములకు స్టీమర్లలో ఎగుమతి అగుచున్నవి. డెల్టా తాలూకాలనుండి కొబ్బరికాయలు, కొబ్బరిత్రాళ్ళు ఎగుమతిచేయుదురు.

మన్యపు ప్రాంతములనుండి కరక్కాయలు, చింతపండు, కుంకుళ్ళు, షీకాయి, తేనె, మైనము, ముషిణిగింజలు, దుప్పికొమ్ములు, చర్మములు, పల్లపు తాలూకాలకును ఇతర రాజధానులకును పంపబడుచుండును. సముద్రతీర గ్రామములనుండి చేపలు, ఉప్పు, కొబ్బెరదినుసులు ఇతర చోట్లకు పంపబడుచుండును.

మనజిల్లాలో చేతిపనులు తక్కువ. మరలతో వస్తువులు తయారుచేయుట అసలేలేదు. అట్టి సరకులు ఇతర దేశములనుండి రావలెను. అవి ఎక్కువగా ఐరోపా, అమెరికా ఖండములనుండి దిగుమతి అగుచున్నవి. వీనిలో ముఖ్యమైనవి మల్లుతానులు, ట్వీడ్లు, ఫ్లానెలు గుడ్డలు, కత్తులు, సీసాలు, చిమ్నీలు, కుట్టుయంత్రములు, బియ్యపు మరలు, గడియారములు, నిప్పుపెట్టెలు, సైకిళ్లు, మోటార్లు, కాగితములు, పుస్తకములు, సబ్బుబిళ్ళలు, బిస్కట్లును.

మన కెక్కువగ నున్న సరకులను ఇతరుల కమ్ముదుము. మనకు లేనివస్తువులను ఇతరచోట్లనుండి తెప్పించుచుందుము. ఈవ్యాపారమును వర్తకమందురు. కాకినాడ, రాజమహేంద్రవరము, తుని, పెద్దాపురం, అంబాజిపేట ఈ గ్రామములందు విశేషముగ వర్తకము జరుగుచుండును. ఇవిగాక అన్ని సంతలందును క్రయ విక్రయములు బాగుగా జరుగుచుండును.

11. రాకపోకలకు మార్గములు.

బాలులారా! మన జిల్లాలో వర్తకము బాగుగ జరుగుచున్నది కదా ? అందుకుగల సదుపాయములేవి ?

వర్తకులును, వారి సరకులును ఒక గ్రామమునుండి మరొక గ్రామమునకు ఇష్టమువచ్చినట్లు పోవుటకు మంచి

లందు చూచిచెప్పుడు. ఈరోడ్లమీాద చాల ఊళ్లకు లెక్కలేని మోటారుబండ్లు పోవుచున్నవి.

కాలువలు:—డెల్టా తాలూకాలలోన, కాకినాడ, రామచంద్రపురము తాలూకాలలోను గోదావరి కాలువల మీాద పడవలు రాక పోకలు చేయుచుండును. రైళ్ళులేని డెల్టా ప్రదేశమంతటను ఈ కాలువలు చాల ఉపయోగకరముగనున్నవి. పటము చూడుము.

ఇవి మనుష్యుల ప్రయాణములకే గాక సరకుల యెగుమతి దిగుమతులకు కూడ చాల అనుకూలముగను, చౌకగను ఉన్నవి. వీనిలో ముఖ్యమైనవి సామర్లకోట కాలువ, కాకినాడ కాలువ, రామచంద్రపురము కాలువ, కోటిపల్లి కాలువ, అమలాపురం కాలువ, గన్నవరం కాలువ.

నది:—గోదావరిమీాద రహదారి పడవలు పోవుచుండును. నీరు బాగా ఉండురోజులలో లాంచిలు, స్టీమర్లు కూడ నడచుచుండును. ఇవి రాజమండ్రినుండి పోలవరం మీాదుగా భద్రాచలము వరకు పోవును. మరియు ధవిళేశ్వరం బొబ్బరిలంక విజ్ఞేశ్వరముల వద్ద కాలువలు ప్రారంభమగును. రాజమండ్రిలో స్టీమర్లు ప్రయాణీకుల నెక్కించుకొని ఆ కాలువల మొగలకు గొనిపోవుచుండును.


గోదావరిజిల్లా

ప్రశ్నలు.

(1) రాజమండ్రినుండి అమలాపురమునకు యెట్లు పోవచ్చును ?
(2) అమలాపురమునుండి కాకినాడ వచ్చుటకు యెన్నిమార్గము లున్నవి ?
(3) రాజోలువెళ్ళుటకు గోదావరిని రెండుమార్లు దాటవలెను ? యెందు వలన ?

12. జనులు - భాషలు- మతములు.

మన్యపు ప్రాంతములందు అడవులు కొండలు మెండు. గ్రామములు దూర దూరమున ఉండును. పంటలు తక్కువ. రాకపోకలకు మార్గము లుండవు. అందుచేత జనసంఖ్య తక్కువ. ఇక్కడిజనులు కోయవారు. వీరిభాష కోయభాష. దానికి అక్షరములు లేవు. పుస్తకములులేవు. కోయలకు చదువులేదు. తెలివితేటలు లేవు. వారి ఆచారములు, అల వాట్లు కొంచెము మోటుగానుండును.

డెల్టా తాలూకాలు మిగుల ఫలవంతము లైనవని మన మిదివరకు నేర్చికొంటిమి. అన్నవస్త్రములు సమృద్ధిగ దొరకు ప్రదేశము. కనుక అచట జనసమ్మర్దము హెచ్చు. జనులు నాగరికత కలవారు, తెలివితేటలు కలవారు, వేదశాస్త్రములు చదివినవారు. ఇప్పటికిని అక్కడ చాలమంది కలరు. మెట్టతాలూకాలలో డెల్టాలోనున్నంత జనసమ్మర్దము లేదు. అయినను మన్యప్రాంతమందు కన్న ఎక్కువమంది ఉందురు.

ఈ జిల్లాలో మొత్తము జనసంఖ్య 16,53,000. వీరిలో చాలమంది హిందువులు. మహమ్మదీయులును, క్రైస్తవులును తక్కువ. తురకలు నగరం, రాజమండ్రి, కాకినాడ, సామర్లకోటలలో నున్నారు. క్రైస్తవులు పెద్ద పట్టణములందున్నారు.

మహమ్మదీయులు హిందూస్థానీ భాష మాట్లాడుదురు. క్రైస్తవులును, హిందువులును తెలుగుమాట్లాడుదురు.

---

13. పరిపాలనము.

ఈ జిల్లా అంతకును అధికారి కలెక్టరు. వీరు సాధారణముగా ఇంగ్లాండు దేశమునుండివచ్చిన దొరగారై ఉందురు. అక్కడ ఐ. సి. యస్. అను గొప్ప పరీక్షలో గెల్చినవారై ఉందురు. వీరికి తెలివి, పరిపాలనశక్తి హెచ్చు. వీరి జీతము నెల 1 కి రూ 2,000 మొదలు రూ 3000 వరకుఉండును వీరిక్రింద కొంచెము తక్కువగా 2000 గ్రామములున్నవి ఒక్కొక్క గ్రామమునకు చేరి ఎన్నో పొలములుండును. అట్లు అన్ని గ్రామముల పొలములును గలసి చాల పెద్దసంఖ్య అగును. ఈ పొలములమీద రావలసిన పన్నులను ఇతర పన్నులను, వసూలు చేయించుట ; జిల్లాలో అల్లరులు, గడబిడలు లేకుండ చూచుట వీరిముఖ్యమైన పనులు. ఈపనులు

వీరొక్కరును చేయజాలరు. కనుక వీరిక్రింద కొందరు సహాయాధికారులుందురు. వీరిలోకొందరు డిప్యూటీ కలెక్టర్లు, కొందరు తహసీల్దారులు, మరికొందరు డిప్యూటీ తహసీల్దారులు. వీరికి ఏఅధికారములున్నవో తెలిసికొందము.

ప్రతి గ్రామమునందును పన్నులు వసూలుచేయుటకు ఒక మునసబు ఉండును. ఈయనకు సహాయ్యముగ కరణము అను నతడుండును. వీరిద్దరును గలసి వారిఊరిలోని పన్నులు వసూళ్లు చేయుదురు. వీరిక్రింద ఇద్దరు ముగ్గురు గ్రామనౌకర్లుందురు. సుమారు 100 గ్రామములుండు ప్రదేశమును ఒక తాలూకాగా ఏర్పఱచిరి. దీనికి అధికారి తహసీల్దారు. ఈయనకు నెల 1కి రు 250 లు మొదలు రు 300 లు వరకు జీతముండును. ఈయన తన క్రిందనున్న గ్రామములనుండి రావలసిన పన్నులను సరిగ వసూళ్లు చేయించును. తనక్రింద పనిచేయు రెవిన్యూ ఇనస్పెక్టర్లను పంపి మునసబు కరణముల పనిని తనిఖీచేయించును. తానుకూడ అప్పుడప్పుడు పోయి గ్రామములను తనిఖీ చేయుచుండును.

తాలూకా చిన్నదై గ్రామములసంఖ్య తక్కువైనపుడు దానిని డివిజన్ అందురు. దీని అధికారిని చిన్న తహసీల్దారు లేక డిప్యూటీ తహసీల్దార్ అందురు. ఈయన జీతము రు150 లు మొదలు రు 250 లవరకు ఉండును. తహసీల్దార్ల పనిని తనిఖీచేయుటకు డెప్యూటీకలెక్టర్లు అను పై అధికార్లుందురు. వీరిక్రింద రెండు తాలూకాలుగాని లేక 1 తాలూకా డివిజనులుగాని ఉండును. వీరి జీతము రు 300 మొదలు 800 లు వరకు ఉండును.

ఈ క్రింది పట్టీలో వివరములు వ్రాయబడినవి.

వరుసనంబరు.	తాలూకాపేరు.	దాని అధికారి, ఆయన తావు.	పై అధికారి ఆయన తావు.	జిల్లా అధికారి.
1	రాజమహేంద్రవరముతాలూకా.	తహసిల్దారు, రాజమండ్రి.	సబ్ కలెక్టర్, రాజమండ్రి.	కాకినాడ జిల్లా కలెక్టరు.
2	రాజోలుతాలూకా.	డిటో రాజోలు.		
3	అమలాపురంతాలూకా.	డిటో అమలాపురం.		
4	పెద్దాపురంతాలూకా.	డిటో పెద్దాపురం.	డెప్యూటీ కలెక్టరు, పెద్దాపురం.	
5	రామచంద్రపురముతాలూకా.	డిటో రామచంద్రపురం.		
6	కాకినాడతాలూకా.	డిటో కాకినాడ.	డిప్యూటీ కలెక్టరు, కాకినాడ.	
7	పిఠాపురము డివిజన్.	డిప్యూటీతహసిల్దారు, పిఠాపురం.		
8	తునిడివిజన్.	డిటో తుని.		
9	భద్రాచలంతాలూకా.	తహసిల్దారు భద్రాచలము.	హెడ్ అసిస్టెంటుకలెక్టరు. భద్రాచలం.	
10	నూగూరు తాలూకా.	డిటో నూగూరు.		
11	చోడవరం డివిజన్.	డిప్యూటీతహసిల్దారు, చోడవరము.	డిప్యూటీకలెక్టరు, పోలవరం.	
12	ఎల్లవరండివిజన్.	డిటో అడ్డతీగెల.		
13	పోలవరండివిజన్.	డిటో పోలవరము.		

వీరు పన్నులు వసూలుచేయు సర్కారు శాఖకు చెందినవారు. ఇది రివిన్యూశాఖ. వీరు రివిన్యూఉద్యోగస్థులు. వీరుగాక ఇతర కార్యములకు ఇతర ఉద్యోగులు కలరు. ఒక్కొక్క బావతు పనులకు ఒక్కొక్క ఇలాకా ఏర్పడినది. ఇట్టి శాఖలు (ఇలాకాలు) ఏవనగా:—తపాలాశాఖ, విద్యాశాఖ, ఉప్పుశాఖ, ఎక్సైజుశాఖ, న్యాయశాఖ, రిజిస్ట్రేషను శాఖ, అడవిశాఖ, వైద్యశాఖ మొదలైనవి. ఆయిలాకాలను గురించియు అందలి ఉద్యోగస్థులను గురించియు మీగు ముందు తరగతులలో నేర్చుకొందురు.

14. పల్లపు తాలూకాలు.

కాకినాడ తాలూకా:—ఇక నీ జిల్లాలో ముఖ్యపట్టణములను గుఱించి కొంచెము తెలిసికొందము. ముందు పల్లపు తాలూకాలు, పిమ్మట మెరక తాలూకాలు, తరువాత మన్యపు తాలూకాలు ఈ క్రమమున పోవుదము.

బాలులారా! పటమును బాగుగ చూచి చదువుడు. ఈ తాలూకాకు నాలుగు దిక్కులను గలవేవో చెప్పుడు. రాకపోకలకు మార్గము లెవ్వి? అవి ఏ యూళ్ళమీదుగా పోవుచున్నవి?



కాకినాడ:—ఇది రేవుపట్టణము. జిల్లాయధికారియైన పెద్ద కలెక్టరుండు స్థలము. అందుచేత జిల్లాకు ముఖ్యపట్ట

కలెక్టరుఆఫీసు, కాకినాడ.

ణము. ఇది మిక్కుల విశాలమై పెక్కు పేటలతో నొప్పుచుండును. ఇందు జగన్నాథపురము గ్రామము కలిసియున్నది. ఈ రెండింటికిని మధ్య ఉప్పుటేరు ప్రవహించుచున్నది. దీనిపై నొక వంతెనకలదు. దానికొక చివర పెద్ద ఘంట స్తంభము కలదు. ఈ యూరిలో కుళాయిలున్నవి. వాటిద్వారా శుభ్రమైన గోదావరి కాలువనీరు అన్ని పేటలకును పంపబడుచున్నది. చాల కచ్చేరీలు, కోర్టులు, దొరల కంపెనీలు గలవు. రెండు

హైస్కూళ్ళు, ఒక కాలేజీ, రెండు క్లబ్బులు, ఒక టవును

జగన్నాథపురం వంతెన - ఘంటస్తంభము

హాలు, నాటక శాలలు, సినీమా మందిరములు, దేవాలయములు, సత్రములును గలవు.

పిఠాపురం మహారాజావారిచే స్థాపింపబడిన అనాథ శరణాలయమును గొప్ప భవనమునందు దిక్కులేని పిల్లలకు తిండి, బట్టఇచ్చి విద్యాబుద్ధులు చెప్పించి పోషించుచున్నారు. మఱియు మల్లాడి సత్యలింగం నాయకరుగారిచే స్థాపింపబడిన లోవరు సెకండరీ పాఠశాలయును, సత్రమును గలవు. ఈ పట్టణము గొప్ప వర్తకస్థలము. రైళ్ళమీఁదను, ఓడలమీఁదను, బండ్లమీఁదను ఎగుమతి దిగుమతులు జరుగుచుండును. ఈ జిల్లాలోను ఇతర జిల్లాలలోను పండునట్టి ధాన్యము, పొగాకు, ప్రత్తి, వేరుసెనగ, నువ్వులు మొదలైనవి కాకినాడకు వచ్చి ఇచ్చటనుండి ఇతర ఖండములకుకూడ స్టీమర్లమీఁద నెగుమతి అగుచుండును. ఈయూరినుండి కోటిపల్లికి క్రొత్తగ రైలుమార్గము పడినది. మఱియు ఈమధ్య

వీథులలోను, ఇండ్లలోను ఎలెక్ట్రిక్ దీపములు పెట్టుటకేర్పాట్లు చేసిరి.

సర్పవరము:—ఇది చిన్నగ్రామము. కాకినాడకు ఉత్తరమున 4 మైళ్ళలోనున్నది. ఇచ్చట నారదగుండమను నొక చెఱువు కలదు. ఇది పుణ్యక్షేత్రము. ఇక్కడి దేవాలయములో స్వామి సన్నిధిని కొందరు పెండ్లిండ్లు చేసికొందురు. మాఖమాసమందు అన్ని ఆదివారములందును తీర్థముసాగును.

చొల్లంగి:—కాకినాడకు దక్షిణమున 3 మైళ్ళలోనున్నది. ఇచ్చట తుల్యభాగ అను నొక గోదావరి పాయ సముద్రములోఁ గలియుచున్నది. ఇది సప్తసాగర సంగమములలో నొకటి. ఇక్కడకు పుష్య బహుళ అమావాస్యరోజున పెక్కువేలమంది జనులు వచ్చి స్నానముచేసి పోదురు. ఆంజనేయస్వామి ఆలయము, సత్రమును కలవు.

సామర్లకోట:—కాకినాడకు 7 మైళ్ళ దూరమున నున్నది. దీనిమీఁదుగా కలకత్తా, మదరాసు రైలుమార్గము పోవుచున్నది. ఇక్కడనుండి కాకినాడకు బ్రాంచిరైలు కలదు. రెండు రైలుమార్గములు కలిసిన స్టేషనుకు రైల్వేజంక్షను అనిపేరు. ఇచ్చట పెద్ద పంచదార ఫ్యాక్టరీ కలదు. మఱియు సర్కారువారి సొంతసేరీ ఉన్నది. అందు మంచి వ్యవసాయ పద్ధతుల ప్రకారము పంటలు పండించి దాని లాభములు రైతులకు బోధించుచుందురు. ఇచట నొక హైస్కూలు

కలదు. ఈయూరు రంగుబట్టలకును, నువ్వుల నూనెకును, వట్టివేళ్ళ తడకలకును ప్రసిద్ధి.

కోరంగి:—పూర్వమిది గొప్ప రేవు స్థలము. ఇక్కడ నుండి ఇతర కోస్తాలతో స్టీమర్లమీఁద వర్తకము జరుగుచుండెడిదట. కాని దరిమిలాను సముద్రము మేటవేయుటచేత, ఓడలు దరికిరాక వర్తకము నశించినది.

తాళ్ళరేవు:—పూర్వమిది కూడ ఒక రేవు స్థలము. ఆ రోజులలో సముద్రపు టోడలను ఈ గ్రామములోఁ గట్టుచుండిరట. ఇప్పటికిని ఓడ లిక్కడ మరమ్మతు అగుచుండును.

యానాము:—ఇది ఫ్రెంచివారి గ్రామము. పూర్వ మిక్కడకూడ మంచి వర్తకము జరుగుచుండెడిదట.

కొంగోడు:—ఇక్కడ చిల్లంగికి, గ్రహబాధకు, పిచ్చికి మంచి పేరుపడిన వైద్యముకలదు.

15. రామచంద్రపురము తాలూకా.

పటమునుచూడుము. అందుగల కాలువలు, రోడ్లు రైలుమార్గములు చెప్పుము.

రామచంద్రపురము:—తాలూకా ముఖ్యపట్టణము. తహాసీల్దారు కచేరి, సబ్ రిజిస్ట్రార్ కచేరి, మునసబుకోర్టు



కలవు. ఇచటనుండి బెల్లము, వరి, తమలపాకులు ఎగుమతి యగుచుండును. కుష్ఠురోగులకు ఒక ఆస్పత్రి కలదు.

ద్రాక్షారామ:—రామచంద్రపురమునకు 4 మైళ్ళ దూరమున నున్నది. ఇచట భీమేశ్వరస్వామివారి ఆలయము కలదు. అందలి రాతిలింగము చాల ఎత్తైనది. అందువలననే పొడుగైనవారిని జూచి "ద్రాక్షారపు భీమేశ్వరునివలె పొడుగెదుగుచున్నావు." అని పరిహాసము చేయుదురు. గుడి సమీపమున నొక కోనేరున్నది. మార్గస్థుల కొఱకు సత్రమున్నది. ఈగ్రామము తమలపాకులకు ప్రసిద్ధి. ఇచ్చట సోమవారము పశువుల సంత జరుగును.

కోటిపల్లి:—గౌతమి ఒడ్డున నున్నది. గొప్ప పుణ్యక్షేత్రము. ఇచ్చట ప్రతి శివరాత్రికిని సోమేశ్వరస్వామికి గొప్ప ఉత్సవము జరుగును. ఆనాడు అనేక గ్రామములనుండి వేలకొలది యాత్రికులు వచ్చి స్వామిని దర్శింతురు. ఈతీర్థమునకు చాలచోట్లనుండి గుఱ్ఱములను దీసికొనివచ్చి అమ్ముదురు. ఇక్కడ గౌతమినిదాటి డెల్టాలోనికిబోవచ్చును. ఇక్కడనుండి కాకినాడకును, రాజమండ్రికిని చాల మోటార్లు పోవుచుండును. రైలుమార్గముకూడ పడినది.

మండపేట:—ఇచ్చట ప్రశస్తమైన బత్తాయి తోటలు కలవు. లోవరిసెకండరీ పాఠశాలయును, పెద్ద బాలికాపాఠశాలయును గలవు.

బిక్కవోలు:—ఇక్కడ డిప్యూటి తహసీల్దారు కచ్చేరీ, లోవరుసెకండరీ పాఠశాలయును గలవు. రైలుస్టేషనున్నది. సుబ్బారాయుని షష్ఠికి గొప్పఉత్సవము జరుగును.

ద్వారపూడి:—ఇది రైల్వేస్టేషను గ్రామము. ఇచ్చట ప్రతి బుధవారము గొప్ప బట్టలసంత జరుగును.

16. అమలాపురం తాలూకా.

పటముచూచి ఇందుగల కాలువలను గుర్తింపుము. ఈ తాలూకా అంతయు చాలవఱకు గోదావరి వండ్రుమట్టిచే నేర్పడినందున మిక్కిలి సారవంతమైనది. ఎక్కడ చూచినను కొబ్బెరతోటలు, పోకతోటలు, అరటితోటలు కన్నులపండువ చేయును. చెట్లు ఒత్తుగను దట్టముగను పెరిగిఉండును. కనుక వేసవికాలమున ఎండతీక్షణము అంతగ కన్పడదు. రాకపోకలకు రోడ్లు, కాలువలు కలవు. ఈ డెల్టా అంతయు పాడిపంటలుగలిగి సంపదలతో తులదూగుచుండును.

అమలాపురము:—తాలూకా ముఖ్య గ్రామము. తాలూకా ముఖ్యస్థానమందుండు కచేరీలు కలవు. మఱియు మునసబుకోర్టు, సబ్ జడ్జికోర్టు, బోర్డు హైస్కూలును కలవు. ఇక్కడనుండి రాజమండ్రికి కాలువమీఁదను, నదిమీఁదను పడవలు నడచుచుండును.



అంబాజీపేట:—ఇది గొప్ప వర్తకస్థలము. ఇక్కడ ప్రతి బుధవారము పెద్ద సంతజరుగును. ఆనాడు పశువుల బేరములు, డెల్టాసరకుల బేరములు అధికముగ జరుగును. లక్షరూపాయల వ్యాపారము ఆయొక్క రోజునను జరుగునందురు.

పేరూరు:—ఇది బ్రాహ్మణ అగ్రహారము. ఇక్కడివారు ద్రావిడులు. వీరి పూర్వీకులు అరవజిల్లాలనుండి ఎప్పుడోవచ్చి భూములు సంపాదించుకొని స్థిరపడిరని చెప్పుదురు. వేదశాస్త్రములు బాగుగ చదువుకొన్న వారెందరో కలరు. చదువులు వీరిసొమ్ము. దేహదార్ఢ్యము నందు సైతము వీరితరులకు దీసిపోరు. ఇచ్చట కొబ్బరిత్రాళ్ళు, కొబ్బరినూనె విశేషముగ అమ్మకమగు చుండును.

ముక్తేశ్వరము:—కోటిపల్లి కెదురుగ గౌతమికి ఆవలిగట్టుననున్నది. పుణ్యక్షేత్రము.

17. రాజోలు తాలూకా.

పటమును చూడుము. ఇది వశిష్ఠ వైనతేయులకు మధ్యనేర్పడిన నగరంఖండమును, దాని ఉత్తరమున బొబ్బరి లంకవఱకు గల గ్రామములును గలిసి ఏర్పడిన తాలూకా. ఇది అన్ని విషయములందును అమలాపురం తాలూకాను బోలి ఉండును.

రాజోలు:—తాలూకాకు ముఖ్యస్థానము. ఇచ్చట తహసీల్దారు కచేరి, సబ్ రిజిస్ట్రారు కచేరి, మునసబుకోర్టు, బోర్డు హైస్కూలును కలవు. శివకోడు అను గ్రామము దీనికి దగ్గఱగ ఉండును.

గన్నవరము:—ఈగ్రామమువద్ద వశిష్ఠశాఖనుండి వైనతేయమను పాయ చీలినది. బొబ్బరిలంకనుండి ఈయూరి వఱకును ఒక కాలువ కలదు. దానికి వైనతేయాము అడ్డువచ్చినది. ఈ కాలువ వశిష్ఠపాయను దాటి నగరం ఖండములోనికి పోయినగాని అక్కడి భూములకు నీటివసతిలేదు. అందువలన వైనతేయమునకు అడ్డముగ గన్నవరము దగ్గర వంతెన కట్టి దానిపైన కాలువనీరు ఆవలి వడ్డునకు ప్రవహించుటకు ఒక రాతితొట్టెను గట్టిరి. ఈ తొట్టెలోపల కాలువనీరును, వంతెనక్రింద గోదావరి నీరును ప్రవహించుట చూడ చిత్రముగా నుండును. ఈ కట్టడమునకు ఆక్విడక్టు అనిపేరు. ఇది కట్టినప్పటినుండియు నగరంలంకలోని పొలములు చక్కగా పండుచున్నవి.

నగరము:—ఈ గ్రామనామమే పూర్వము ఈ తాలూకాకును ఉండెడిది. ఇచ్చట మహమ్మదీయుల సంఖ్య అధికము. ఇక్కడ లోవరు సెకండరీ పాఠశాల కలదు.

క్రొత్తపేట:—ఇది పెద్దఊరు. సంతజరుగు గ్రామము. బోర్డు హైస్కూలు, డిప్యూటీ తహసీల్దారు కచేరీ, సబురిజిస్ట్రారు కచేరికలవు.

తాటిపాక:—ఈ గ్రామము చెఱకు బెల్లమునకును, నేతబట్టలకును పేరుపడినది. దీనికి దగ్గరనున్న జగ్గన్నపేట కూడ బట్టలనేతకు ప్రసిద్ధి.

అంతర్వేది:—ఇది వసిష్ఠ గోదావరి బంగాళాఖాతములో కలియుచోటనున్నది. సప్తసాగర సంగమములో నిది చివరది. ఇచ్చట నృసింహస్వామి ఆలయము కలదు. ఈ స్వామికి మాఘశుద్ధ ఏకాదశి మొదలు పౌర్ణమి వఱకు పెద్ద ఉత్సవము జరుగును. ఈవేడుకను జూచుటకు వేలకొలది జనులు వత్తురు. ఆ రోజులలో గ్రామము చాల క్రిక్కిరిసి ఉండును. ఇక్కడి తీర్థమునకు చాల చోట్లనుండి కఱ్ఱ సామానులు, లోహపుపాత్రలు, పాపులు, దుకాణములు వచ్చును.

మందపల్లి:—ఇచ్చట మందేశ్వరుని ఆలయమున్నది. ప్రతి శని త్రయోదశికిని స్వామికి తైలాభిషేకము జరుగును. శనివారమును, త్రయోదశి తిథియును కలియు దినము శని త్రయోదశి అందురు. శనిగ్రహము జబ్బుగ నుండువారలు ఈ అభిషేకమును జేయింతురు.

18 మెట్టతాలూకాలు.

రాజమహేంద్రవరము తాలూకా.

రాజమండ్రి:—ఇది తాలూకా ముఖ్యపట్టణము. గోదావరిఒడ్డున నున్నది. దీనిజనసంఖ్య 50,000. ఇచట బి. ఏ. వఱకు విద్య గఱపు సర్కారు కాలేజీ, ఉపాధ్యాయులను, ఉపాధ్యాయినులను, తర్ఫీదుచేయు విద్యాశాలలు; మూఁడు బాలుర హైస్కూళ్ళు; ఒక బాలికలహైస్కూలు; ఎన్నియో ప్రారంభ పాఠశాలలును గలవు. మన తెనుఁగు జిల్లాలలో విద్యాభ్యాసమునకు ఇన్ని సదుపాయములు గల పట్టణము వేరొకటి లేదు.

ఇక్కడ జిల్లాజడ్జికోర్టు, 2 సబ్ జడ్జికోర్టులు, 2 మునసబుకోర్టులు, సబ్ కలెక్టరు కచేరి, తాలూకా కచేరియును కలవు. మరియు రెండు పట్టుబట్టల ఫ్యాక్టరీలు, అనేక అల్యూమినియం ఫ్యాక్టరీలు, బియ్యపు ఫ్యాక్టరీలు కలవు. ఇవిగాక ప్రజల వినోదమునకై నాటకశాలలు, సినిమా మందిరములును కలవు. మదరాసు, కలకత్తా రైలు ఈనగరము మీఁదుగా బోవుచున్నది. ఈయూరు గోదావరి కాలువలద్వారా ఒక ప్రక్క డెల్టాతో సంబంధము గలిగి యున్నది. ఇంకొక ప్రక్క నదివలనను రోడ్లద్వారాను ఏజెన్సీతో కలిసి యున్నది. కనుక అటుపడవలమీఁద డెల్టాసరకులును, ఇటు పడవలమీఁదను

బండ్లమీఁదను మన్యపు సరకులును ఇచ్చటకు వచ్చి చేరును. ఇవి రైళ్ళమీఁద చాలచోట్లకు ఎగుమతిఅగుచుండును. కనుక ఇక్కడ వర్తకముఎప్పుడును ముమ్మరముగా జరుగుచుండును.

12 సంవత్సరముల కొకసారి గోదావరి పుష్కరమను నొక గొప్ప పర్వము వచ్చును. అప్పుడు అనేక ప్రాంతముల నుండి లక్షలకొలది జనులువచ్చి స్నానముచేసి తర్పణాదులు విడచి పితృదేవతలను తృప్తిపరతురు. మఱియు కాశీయాత్ర చేసినవారు రాజమహేంద్రవరములో గోదావరి స్నానము చేయకుండ పోరు.

పూర్వ మీ పట్టణమును రాజరాజనరేంద్రుఁడను నొక గొప్పరాజు పరిపాలించెను. అందుచేత దీని కాయనపేరు వచ్చినది. ఆయన కవీశ్వరులను బోషించెను. అప్పటినుండి ఇప్పటివఱకు ఈ యూరు విద్యలకు పుట్టినిల్లు. ఆయన కుమారుఁడైన సారంగధరుని చంపించిన చోటునకు గుర్తుగా సారంగధరుని మెట్ట అనునది ఇప్పటికిని చూడనగును. మఱియు మన తెనుఁగుభాషలో అనేక పుస్తకములు రచించి భరతఖండమంతటను కీర్తిగాంచిన కందుకూరి వీరేశలింగము పంతులు గారు ఈ పట్టణమందే ఉండిరి. వీరు వితంతు శరణాలయమను నొక భవనము కట్టించిరి. అందు భర్తలుపోయిన స్త్రీలు చదువు నేర్చికొందురు.

గోదావరి నదిమీఁద పెద్ద రైలువంతెన గలదు. ఇది మన హిందూదేశమునందలి పెద్దవంతెనలలో నొకటి. దీనిపై



రైలుబండ్లు పోవుచుండును. మనుష్యులు కూడ నడచి పోవచ్చును. ఇది 56 స్తంభములపై నిలబడి, సుమారు 2 మైళ్ళ పొడవుండును. వరదల రోజులలో నదినిండ నీరు ప్రవహించు నపుడు వంతెనమీఁద రైలుప్రయాణము చేయువారికి చూచుటకు చాల ఆశ్చర్యముగా నుండును. ఈమధ్యను ఇక్కడ ఎలెక్ట్రిక్ దీపములు పెట్టించి ఊరికి శోభ తెప్పించినారు. మరియు కాగితములుతయారుచేయుటకు గొప్పయంత్రశాలను స్థాపించిరి.

ధవళేశ్వరము:—రాజమండ్రికి 4 మైళ్ళ దూరమున నున్నది. దీని సమీపమున గోదావరినదికి అడ్డముగా పెద్ద ఆనకట్ట కట్టబడినది. ఇచట ఇంజినీరింగు శాఖ ఉద్యోగస్థుల

యొక్క ఆఫీసులు కలవు. మఱియు ఇంజనీరింగు వారికి కావలసిన సామగ్రులు తయారుచేయుటకు వర్కుషాపు కలదు. అందు ఇతరులకుకూడ ఇనుపసామానులు పనైన చేయుదురు. ఇది డెల్టాకు శిరస్సున నున్నది. ఇక్కడ రామపాదములు గలవని వాడుక. అందుచే నిది పుణ్యస్థలము. లోవరు సెకండరీ పాఠశాల కలదు.

కడియము:—రైల్వేస్టేషనుగల గ్రామము. పిఠాపురం మహారాజావారిది. ఇది మామిడి తోటలకును, గులాబీ జాతులకును బ్రసిద్ధి. ఇక్కడి తోటలలో సమస్త ఫలవృక్షములును గలవు.

గోకవరము:—ఇది మన్యమునకును వెల్లడికిని మధ్యనున్న ద్వారము వంటిది. రాజమండ్రికి 20 మైళ్ళ దూరమున ఉత్తరమున నున్నది. ఇచ్చట ప్రతివారము గొప్పసంత జరుగును. ఆ రోజున కోయవాండ్రు చింతపండు, శీకాయ, కుంకుడు కాయలు, కరక్కాయలు, మొదలైనవి తెచ్చి అమ్ముదురు.

19. పెద్దాపురము తాలూకా.

ఇదంతయు మెట్టప్రదేశము. నేల చాలవరకు ఱాతినేల. సముద్రమట్టముకన్న కొన్ని వందల అడుగులు ఎత్తుండును. అందుచేత నీరెక్కడు. కాలువలుద్వారా గోదావరి నీటిని



ప్రవహింపజేయుటకు వీల్లులేవు. కాబట్టి పొలములకు చెఱువులు, ఏలేరు, వర్షము ఇవియే ఆధారము. పూర్వమీప్రాంతమంతయు వత్సవాయువంశపు రాజుల ఆధీనమునందుండెడిది. ఇప్పుడిది సర్కారువారిదే.

పెద్దాపురము:—ఇది తాలూకా ముఖ్యపట్టణము. సామర్లకోటకు మూడు మైళ్ళలో నున్నది. ఇచట డిప్యూటీ కలెక్టరు, తహసీల్దారు, సబురిజిస్ట్రారు, సబుమేజిస్ట్రేటు కచేరీలున్నవి. మఱియు మునసబుకోర్టు, హైస్కూలును గలవు. పూర్వపు రాజుల కోటబురుజులును, పాడుగోడలును ఇప్పటికిని గన్పడుచుండును. ప్రతి ఆదివారము సంత జరుగును. బెల్లపువర్తకము ఎక్కువగా జరుగుచుండును. పట్టుబట్టల ఫ్యాక్టరీ ఒకటి గలదు. ఇందు రకరకముల కండువాలు, చీరలు, పట్టుగుడ్డలు, కోటుగుడ్డలు నేయబడి దూరగ్రామములకు సైతము ఎగుమతిచేయబడును.

ఏలేశ్వరము :—పెద్దాపురమునకు ఉత్తరమున 16 మైళ్ళదూరమున నున్నది. ఇది ఏజెన్సీకిని వెల్లడి తాలూకాలకును మధ్యనున్న ద్వారమువంటిది. ఇచ్చట వారమున కొకసారి పెద్ద సంతజరుగును. ఆసంతకు రాజమండ్రీ, కాకినాడ, తుని మొదలగు పట్టణములనుండి వర్తకులు బండ్లమీదను, బస్సులమీదను వెళ్ళి మన్యపు సరకులను గొనివత్తురు.

అన్నవరము:—ఇది రైల్వే స్టేషనునకు సమీప గ్రామము. ఇచట కొండమీఁద శ్రీ సత్యనారాయణస్వామి ఆలయము కలదు. ప్రతి సంవత్సరము వైశాఖ శుద్ధ ఏకాదశికి స్వామికి కళ్యాణము జరుగును. ఆరోజులలో పండిత సమ్మానములు జరుపుదురు. ప్రతిదినము మ్రొక్కుకొని వచ్చిన యాత్రికులు స్వామినిదర్శించి వ్రతములు సలిపి పోవుచుందురు. పూడి, కొట్రావు పల్లి, జగ్గంపేట, వీరవరము ఇవి ఈ తాలూకాలకు జమీందారీ గ్రామములు.

20. పిఠాపురం డివిజను.

ఇందలి గ్రామములు పిఠాపురము జమీందారీలో చేరినవి. చాలమట్టుకు ఏలేటి నీరే పొలముల కాధారము. కొన్ని చెఱువులు కూడ కలవు. ఈ రెంటివలనను పల్లపుపంటలు, మెట్టపంటలును కూడ పండును. అచ్చటచ్చట మామిడి తోటలు కలవు. పటమును జూచి మిగిలిన సంగతులు కొన్ని తెలిసికొనవచ్చును.

పిఠాపురము:—ఇది కాకినాడకు 10 మైళ్ళ దూరమున ఉత్తరముగ నున్నది. మహారాజావారి నివాసస్థానము. ఇచ్చట వారి కోటయు, మందిరమును గలవు. రైలుస్టేషను గలదు. మఱియు డిప్యూటీతహసీల్దారు, సబ్ రిజిస్ట్రారు కచేరీ



లును, దివాణపు ఆఫీసును గలవు. ఇంతియగాక ఈ పురమున మహారాజావారు ప్రజల సౌకర్యమునకు గట్టించిన భవనము లనేకము లున్నవి. బాలుర ఉన్నతపాఠశాల, ఆది ఆంధ్ర విద్యార్థుల భోజనవసతి గృహము, పురుషుల పురమందిరము, స్త్రీల విశ్రాంతి భవనము, మార్గస్థుల సత్రము, ఉద్యోగస్థుల బంగాళా, ఇవన్నియు ఆ యుత్తమ పురుషుని ప్రజానురాగమును, దాతృత్వమును, సౌశీల్యమును వేనోళ్ళ చాటుచున్నవి. శ్రీవారి ధర్మపత్నియగు రాణిగారు స్త్రీలకొఱకు ప్రత్యేక వైద్యశాలను నిర్మించి అందు బీదసాద లెల్లరకు గొప్పవైద్య సహాయము చేయించుచున్నారు. ఎక్కడను గుదురనిరోగము లిక్కడ కుదురుటగలదు. ఈ ఆస్పత్రిలో చికిత్సనొంది దీర్ఘ వ్యాధుల బాధనుండి విముక్తులై ప్రాణములను రక్షించుకొనిన మానవతులు వేనవేలున్నారు.

ఇంతియగాక మహారాజావారు విద్య లందును శాస్త్రము లందును అభిమానము గలవారు. కనుక వారనేక పండితులను రప్పించి వారి ఆస్థానమున నుంచుకొని ఆవిద్యల నెల్లను పోషించుచున్నారు. మఱియు మన తెనుఁగుభాష నుద్ధరించుటకై అనేకవేల రూప్యములను వ్యయముచేసి మహా పండితులచే "ఆంధ్రనిఘంటు" అను నొక గొప్ప గ్రంథమును గూర్పించుచున్నారు. కాకినాడలో నొక పెద్ద కళాశాలను (బి. ఏ. కాలేజి) పిఠాపురములో నొక ఉన్నత పాఠశాలను

పోషించుచున్నారు. వీరి విద్యాభిమానమును, భాషాసేవయు, ప్రజాసేవయు నెన్నటికిని మఱపురానివి.

ఈగ్రామమున ప్రతి శనివారము గొప్ప పశువుల సంత జరుగును. ఇది జిల్లా అంతకును జాల ప్రసిద్ధి నొందినది. గయుడను రాక్షసుని పాదము లిచట నుండెనని వాడుక గలదు. అందుచే దీనికి పాదగయాక్షేత్ర మను పేరువచ్చినది. ఇక్కడ కుక్కుటేశ్వరస్వామి, మాధవస్వామి ఆలయములు గలవు. ఈదేవుళ్లకు ఏటేట రథోత్సవములు జరుగును.

ఉప్పాడ:—పిఠాపురమునకు 7 మైళ్లు దూరముగ సముద్రతీరమున నున్నది. ఇచ్చట చాలమంది పట్టుసాలీలు, దేవాంగులు కలరు. వీరు ప్రశస్తమగు సన్నని జల్తారు బట్టలు నేయుదురు. ఇవి దేశమంతటను పేరుపొందినవి.

ఉప్పాడకొత్తపల్లి:—ఉప్పాడకు 1 మైలు దూరమున నున్నది. ఇదికూడ సన్నని జల్తారుబట్టలకు ప్రసిద్ధి.

గొల్లప్రోలు:—రైలుస్టేషనుగల మార్గము. ఇక్కడ నుండి మిర్చి, ఉల్లిపాయలు అధికముగ ఎగుమతి చేయబడును.

21. తుని డివిజను.

ఇందలి గ్రామము లన్నియు తుని జమీందారీలోనివి. వీరు వత్సవాయ వంశములోని రాజులు. అన్నప్రదానమునకును పూర్వపు మర్యాదలకును చాల పేరుపొందినవారు.

ఈడివిజనులో అక్కడక్కడ కొండలు గలవు. 'తాండవనది' అను ఏరు ప్రవహించుచున్నది.

తుని:—ఇది రాజాగారుండు స్థానము. డిప్యూటి తహసీల్దారు, సబురిజిస్ట్రారు కచేరులును, రాజాగారి హైస్కూలును, ఆస్పత్రీయు, అన్నసత్రమును గలవు. ఇచట రైల్వే స్టేషనున్నది. ప్రతి ఆదివారము సంత జరుగును. ఆనాడు ధాన్యాదులును, అపర దినుసులును విశేషముగ అమ్మబడును. పశువుల బేరములుకూడ జరుగును. ఇక్కడ కూరగాయలు సమృద్ధిగను చౌకగను దొరకును.

నాంసవరము:—తునికి 4 మైళ్ళదూరమున పడమరగ నున్నది. ఇక్కడ కొండలను త్రవ్వి క్రొత్తగా రైల్వేస్టేషను కట్టియున్నారు. ఇచట గాజులు తయారుచేయుదురు. సీతారాంపురము అను మరొక చిన్న గ్రామములో కూడ గాజులు పరిశ్రమ కలదు.

లోవకొత్తూరు:—ఇక్కడ మూర్ఛరోగమును కుదుర్చుటకు పేరుపొందిన వైద్యులు కలరు. ఈ గ్రామమునకు ఒక మైలు దూరమున తలుపులమ్మ లోవ ఉన్నది. ఇక్కడ ప్రతి ఆదివారము, మంగళవారము, గురువారము తీర్థము జరుగును. అమ్మవారికి మేకలను, కోళ్ళను బలియిత్తుమని మ్రొక్కుకొందురు, చుట్టుపట్ల గ్రామములందు పిల్లలకు అమ్మవారి పేరుపెట్టుట వాడుక గలదు. ఇక్కడ మంచి నీటిధార గలదు.

22. మన్యపు తాలూకాలు.

ఈ ప్రాంతమంతయు అడవులతోను, కొండలతోను నిండి ఉండును. నేల సముద్రమట్టమునకన్న చాల ఎత్తు. నీటి వసతులు తక్కువ. కనుక మెట్టపైరులు మాత్రము కొద్దిగపండును. ఇక్కడిజనులు అనాగరకులు, మోటువాండ్రు. చదువులేనివారు. అడవిసరకులను ఎడ్లమీఁద వేసి సంతలకు గొనిపోయి అమ్ముకొని జీవింతురు. మఱికొందరు అడవి కలప వెదుళ్ళు గోదావరినదిమీఁద తెప్పలపై నడపించుకొని వచ్చి వెల్లడిగ్రామములలో నమ్ముకొని బ్రతుకుదురు. కాని గోదావరినదియొడ్డున నుండు గ్రామములలో కొందరు నాగరకులు గలరు. గ్రామముల సంఖ్య తక్కువ. ఊరికి ఊరికి చాల దూరముండును. రాకపోకలకు సరియైన మార్గములుండవు.

పోలవరము:—ఇది ఈడివిజను ముఖ్యస్థానము. ఇచ్చట డిప్యూటీ కలెక్టరు, డిప్యూటీ తహసీల్దారు, సబురిజిస్ట్రారు కచేరీలును; లోవరుసెకండరీ పాఠశాలయును ఉన్నవి. ఇది గోదావరినది ఒడ్డున పడమరగ నున్నది. ఇక్కడనుండి రాజమహేంద్రవరమునకును, ఇతర స్థలములకును కలప, వెదుళ్ళు విశేషముగ ఎగుమతి అగుచుండును.

పట్టిసము:—ఇది మహోక నదీతీర గ్రామము. పోలవరమునకు దక్షిణమున నున్నది. ఊరికి తూర్పుగ నదిలో నొక లంకగలదు. అందు ఒక కొండమీఁద శివాలయమున్నది. ప్రతి శివరాత్రికిని చాలమంది యాత్రికులు వత్తురు. అపుడు గొప్ప ఉత్సవము జరుగును.

ఈ డివిజనులో హుకుంపేట, గూటాల, జంగారెడ్డి గూడెము అను జమీందారీ గ్రామములు కలవు.

చోడవరం:—ఇది డివిజనుకు ముఖ్యగ్రామము. దీని చుట్టుప్రక్కలను కొండలు మెండు. జనము తక్కువ ఇండ్లు కొద్దిగ నుండును. డిప్యూటీ తహసీల్దారు ఆఫీసు, ఆస్పత్రి, పోలీసుస్టేషను గలవు.

రంప:—చోడవరమునకు దగ్గఱగ 2 మైళ్ళలో నుండును. ఇది కోయ దొరయొక్క మోఖాసా గ్రామము. పూర్వమొక కోయదొర సర్కారు వారిమీఁద తిరుగబడెను. అపుడు పెద్దకలహమాయెను. దానికి రంప పితూరి అని పేరు.

అడ్డతీగల:—ఎల్లవరము డివిజనునకు ముఖ్య గ్రామము. మన్యపు జ్వరమునకు పేరు పొందినది. డిప్యూటి తహసీల్దారు కచేరి, ఆస్పత్రి కలవు.

భద్రాచలము:—గోదావరి నది ఒడ్డున నున్నది. రాజమండ్రికి వాయువ్యమూలను రమారమి 100 మైళ్ళ దూరమున నున్నది. ఇది తాలూకా ముఖ్యపట్టణము.

ఇచ్చట హెడ్డు అసిస్టెంటు కలెక్టరు, తహసీల్దారు, సబ్ రిజిస్ట్రారు కచేరీలును; గవర్నమెంటు హైస్కూలును; ఆస్పత్రియు గలవు. దీని చుట్టుప్రక్కలను అడవులు గలవు. పూర్వము రామలక్ష్మణులు అరణ్యవాసము చేసినపుడు సంచరించిన దండకారణ్యము, ఈ ప్రాంతముననే ఉండెను. ఇచ్చట శ్రీరాములవారి దేవాలయము కలదు. ప్రతి సంవత్సరము చైత్రశుద్ధనవమికి స్వామికళ్యాణ మహోత్సవము మిక్కిలి వైభవముతో జరుగును. ఆ వేడుకను జూచుటకు బండ్లమీఁదను, పడవలమీఁదను, అనేక కష్టముల కోర్చి, చాలడబ్బు ఖర్చుపెట్టి రామభక్తులు వేలకువేలు వచ్చుచుందురు. ఈజిల్లాలో ప్రతిగ్రామము నందును భద్రాచలము యాత్ర చేసివచ్చిన వారుందురు. భద్రాద్రిరాములవారి మీఁద చేసినపాటలకు లెక్కలేదు. ఈ సందర్భమున నొక రామభక్తుని చరిత్ర వినదగినది.

పూర్వము భద్రాచలము తాలూకా అంతయు హైదరాబాదు నవాబుగారిది. ఆకాలమున గోపన్న అను నతఁడు తహసీల్దారుగ నుండెను. ఆయన రామభక్తుడు. ఎల్లప్పుడును రాముని స్మరించుచు, రామకీర్తనలు పాడుచు, రామభజన చేయుచుండెడివాఁడు. ఒకప్పుడు రామాలయమునకు మరమ్మతులు చేయించుట, గోపురము కట్టించుట, ఆవశ్యకమాయెను. దానికి చాల ధనము కావలెను. ఆధనము

వచ్చు ఉపాయములేదు. ఇట్టిస్థితిలో నితఁడు తహసీల్దారుగా తాను గ్రామములనుండి వసూలు చేయించిన డబ్బంతయు నవాబు ఖజానాకు పంపక దేవాలయమునకై ఖర్చుచేసెను.



ఆసంగతి నవాబుగారికి తెలిసి ఆయనకు చాల కోపము వచ్చెను. అందుమీఁద గోపన్నను ఖైదులోఁ బడఁద్రోయించెను. ఆఖైదులో గోపన్న ప్రతినిముషము రాముని ధ్యానించుచు, రామనామము పలుకుచు, రామకీర్తనలు పాడుచు తన్ను కష్టమునుండి తొలగింపుమని ప్రార్థించెను. అట్లు 12 ఏండ్లు గడచెను. ఎంతకాలమునకును విడుదల

రాదయ్యె. తుదకు విసుగుజెంది "ఓ! రామా! నేను నీకొఱకై ఆధనము ఖర్చుపెట్టితిని గాని నాకొఱకును నా పెండ్లాము బిడ్డల కొఱకును గాదుకదా! నీ సేవచేసినందుకు ఈ చెఱసాలలోఁ బడి ఇన్ని కష్టములు పడుచున్నాను. నిన్నెంతప్రార్థించినను నీకు దయరాదా? ఇకనైనను నన్ను రక్షించవా!" అని మొఱపెట్టుకొనెను.

ఆరాత్రి రామలక్ష్మణులు నవాబునకు కలలో కనబడి "నీవు మాభక్తుని తక్షణమే చెఱనుండి విడిపింపుము. నీకియ్యవలసిన సొమ్మిదిగో" అని మాయమై పోయిరట. మఱునాఁడు నవాబు అత్యాశ్చర్యముతో గోపన్నయొద్దకువచ్చి నమస్కారము చేసి చెఱనుండి విడిపించెనట! అప్పటినుండి ఇప్పటి వఱకు ప్రతి సంవత్సరము నవాబుగారు రామకల్యాణమునకు కొంత ధనము పంపుచుందురు. గోపన్నకు 'రామదాసు' అని పేరువచ్చినది.

దుమ్ముగూడెము:—ఇది భద్రాచలమునకు 13 మైళ్ల దూరమున నదిఒడ్డున నున్నది. ఇచ్చట గోదావరినదికి ఆనకట్ట కలదు. మిషనరీదొరలు, దొరసానులు ఉండుస్థలము. వీరిక్కడ ఆడవాండ్రకు లేసుపనులు నేర్పుదురు. ఆపనుల వలన చాలమంది స్త్రీలకు జీవనము ఏర్పడినది.

పర్ణశాల:—ఇది చిన్నగ్రామము. పర్ణమనగా ఆకు, శాల అనగా ఇల్లు. ఈమాటకు ఆకులయిల్లు అని అర్థము.

పూర్వము శ్రీరాములవారు దండకారణ్యమున తిరుగుచుండగా, ఈ ఊరిదగ్గఱ పర్ణశాల వేసికొని ఉండిరనియు, ఇక్కడనుండియే సీతమ్మవారిని రావణుడెత్తుకొని పోయెననియు చెప్పుదురు. అందువలన నిది క్షేత్రస్థలము.

కూనవరము:—ఇక్కడ శబరినది గోదావరిలోఁ గలియుచున్నది.

నూగూరు తాలూకా.

వెంకటాపురము ముఖ్యగ్రామము. ఇచ్చట తహసిల్దారు కచ్చేరీకలదు. నూగూరు, ఆలబాక, చెర్ల అనునవి కొంచెము ముఖ్యములే.

సమాప్తము.

పరీక్షప్రశ్నలు.

1. డెల్టా తాలూకాలను గురించియు, అందలి ప్రజలను గురించియు నీకు దెలిసిన అంశములు జెప్పుము.
2. మన్యప్రాంతములందు జనసంఖ్య తక్కువగ నుండుటకు కారణములెవ్వి?
3. పెద్దాపురం, రాజమహేంద్రవరం తాలూకాలలో కాలువలు లేకపోవుటకు ఏమికారణము.? అక్కడ పండు పంటలెవ్వి? వాటికిగల నీటివసతులెవ్వి?

4. మహమ్మదీయులు, క్రైస్తవులు ఏగ్రామములలో ఎక్కువగ నున్నారు?
5. జనసమ్మర్దము ఎక్కువగ నుండు ప్రాంతము లెవ్వి? మిక్కిలి తక్కువగనుండు ప్రాంతము లెవ్వి? అట్లుండుటకు కారణము లెవ్వి?
6. ఏ యే గ్రామములకు మోటారుబండ్లు పోవుచున్నవి?
7. కాకినాడనుండి రామచంద్రపురమునకును, రాజమహేంద్రవరము నుండి ఉప్పాడకును ఎన్నివిధములుగ ప్రయాణము చేయవచ్చును?
8. గోదావరి డెల్టా ఎట్లు ఏర్పడినది? అది సారవంతమగుటకు కారణమేమి?
9. పోలవరమునకు దిగువున గోదావరిలో ఇసుకదిబ్బలు లంకలు ఏర్పడినవి. ఎందువలన? వానిలో ముఖ్యమైనవి ఎవ్వి?
10. గోదావరి జిల్లాలోనున్న జమీందారీలు ఎవ్వి? వాని ముఖ్యస్థానములను పేర్కొనుము.
11. కోటిపల్లి రైలువలన కలుగు లాభములెవ్వి? ఆమార్గమే యేగ్రామముల మీదుగా పోవుచున్నది?
12. వేళంగి గ్రామస్థులు ఇద్దరు, రాజమండ్రికి ఒకరును, తునికి మరొకరును పోవలెనని వారి ఊరిలో రైలెక్కుదురు.

వీరెంతవరకు కలసిపోవుదురు? ఎక్కడ విడిచిపోవుదురు? విడిపోయిన తరువాత ఒక్కొక్కడు ఏయే స్టేషనుల మీదుగా వెళ్ళును?

13. ఒక అంబాజీపేట వర్తకుడు ఏలేశ్వరము సంతలో చింతపండు, కుంకుడుకాయ మొదలగు మన్యపు సరకులను కొనవలెనని బయలుదేరును. అతడేయూళ్లమీదుగా ఏ మార్గములమీదుగా బోయిన త్వరలో బోయి చేరగలడు?

14. ఈ జిల్లాలో రాజమండ్రి, కాకినాడ, పిఠాపురము ఈ పట్టణములకు గల ప్రాముఖ్యతను సవిస్తరముగ వర్ణింపుము. పిచ్చిరోగమునకు వైద్యము ఏ గ్రామములో నున్నది

15. ఈ క్రింది వాని కాపేర్లు ఎట్లు వచ్చినవో వివరింపుము?
1. గౌతమి. 2. పర్ణశాల. 3. రాజమహేంద్రవరము.
4. గొత్తికండి. 5. బైసనుకొండ. 6. రామవాసు.

16. ఈ జిల్లాలో గొప్ప సంతలు జరుగు స్థలములెవ్వి? ఆ సంతలు ఎందుకు ప్రసిద్ధి?

17. మనజిల్లాలో పుణ్యక్షేత్రముల 10 దింటిని జేర్కొనుము? ఒక్కొక్కటి ఎందుకు ప్రసిద్ధి జెందినదో తెలుపుము.

18. ఈక్రింది దినుసులకు పేరుపొందిన గ్రామములెవ్వి? తమలపాకులు, పట్టుకండువాలు, మామిడిఅంట్లు, కొబ్బరికాయలు, పట్టివేళ్ళ తడకలు, మంచి కంచుపాత్రలు, సన్ననూలు బట్టలు, ఇత్తడి సామానులు, కర్రసామానులు, అల్యూమినియం పాత్రలు, బత్తాయి పండ్లు, ముతకనూలు బట్టలు.

19. ఈక్రింది గ్రామములు ఎందుకు ప్రసిద్ధికెక్కినవి? అంతర్వేది, పట్టిసము, దుమ్ముగూడెము, తాటిపాక, గన్నవరము, ద్రాక్షారామము, అన్నంపల్లి.

20. పూర్వకాలమున అభివృద్ధిలోనుండి, ఇప్పుడుక్షీణదశలో నున్న గ్రామము లెవ్వి? అవి ఎందుచేత పాడైపోయినవి?

21. చామర్లకోటలో పంచదార ఫ్యాక్టరీ కట్టుటకు ఏమి కారణము?

22. కాకినాడలో కంటె రాజమండ్రీలో కలప చౌక. కారణమేమి?

23. పాడిపశువులు, దుక్కిటెడ్లు, కొనదలంచిన రైతులు ఏగ్రామములకు పోవుదురు?

24. మీబడిలోని తూర్పు గోదావరిజిల్లా పటము ఏస్కేలునకు గీయబడినది? ఒక డివైడర్సులో పటములోని ఈ క్రింది దూరములను కొలువుము.

i. రాజమండ్రికిని భద్రాచలమునకును నదీమార్గమున.
ii. రాజమండ్రికిని, తునికిని రైలుదారిని.

iii. కాకినాడకును, రాజమండ్రికిని రైలుదారిని.

iv. కాకినాడకును, కోటిపల్లికిని రోడ్డుదారిని.

v. చామర్లకోటకును ఏలేశ్వరమునకు రోడ్డుదారిని.

ఈకొలతలను అంగుళములనుండి మైళ్ళలోనికి మార్చి అసలు నిజమైన దూరములను కట్టుము.

---

1. అనుబంధము.

పటముతో ఆట.

గోదావరిజిల్లా పటమును నీవు ఒక ఆటగా తయారు చేయవచ్చును. మీ ఇంటిదొడ్డిలోగాని, బడి దొడ్డిలోగాని 10 గజములు పొడవు, 10 గజముల వెడల్పు గల ఒక మడిని బాగుచేయుము. పొడవు సరిహద్దులు ఉత్తరదక్షిణములుగను వెడల్పు సరిహద్దులు తూర్పుపడమరలుగను ఉండును. ఆస్థలమునందు ఒక మేకుతో గోదావరిజిల్లా ఆకారమును గీయుము. అందు ఎత్తుప్రదేశములను ఎత్తుగను పల్లపుప్రదేశ

ము. పట్టణములు, గ్రామములు గల చోట్ల సన్నని పుల్ల ముక్కలను గుచ్చి వాటిచివర పేర్లు వ్రాసిన కాగితపు జెండాలను అంటింపుము. మడిలో వాయువ్యము నుంచి ఆగ్నేయముగ ఒక వంకర కాలువ చేయుము. ఇది గోదావరి. దీనిలో లంకలను ఏర్పఱచుము. దీనికి కావలసిన వాలుచేయుము. రాజమహేంద్రవరము దగ్గర వంతెనను, ధవిళేశ్వరమువద్ద ఆనకట్టను ఏర్పఱచుము. గోదావరి పాయలు సముద్రములో కలియునట్లు ఒక గొయ్యి చేయుము. రైలుమార్గములను, టెలిగ్రాపు స్తంభములను పుల్లలతోను గొడుగు బెత్తములతోను గుర్తింపుము.

---

2. అనుబంధము.

బాలురు జ్ఞాపక ముంచుకో వలసిన అంశములు. గోదావరి జిల్లాలో 1969 గ్రామములు గలవు. మొత్తము మీద 16,64,000, మంది జనులు ఉన్నారు. పరిపాలనకై జిల్లా 13 భాగములుగ జేయుబడినది. వానిలో 8 తాలూకాలు

కొలచినయెడల అది 7900 మైళ్ళు లోతుండును. ఒకచోట నుండి బయలుదేరి తిన్నగా పోవునెడల తిరిగి ఆచోటికే వచ్చి చేరుదురు. ఈ దూరము రమారమి 25,000 మైళ్ళుండును.

2. సూర్యుడు భూమికంటె 10 లక్షల రెట్లు లావు ఉన్నాడు. అనగా, పదిలక్షల భూములు కలసిన మన సూర్యుడంత గోళమగును. సూర్యుడు భూమికి 928 లక్షల మైళ్ళ దూరమున నున్నాడు.

3. చంద్రుడు భూమికంటె చిన్న గోళము. 50 చంద్రులు కలసిన మనభూమి అంత గోళమగును.

4. గోదావరినది 900 మైళ్ళ పొడవు. దాని పొడవు కూనవరం దగ్గర ముప్పాతిక మైలు. పోలవరం వద్ద 1 మైలు, రాజమండ్రివద్ద 2 మైళ్ళు, ధవళేశ్వరము సమీపమున 3¾ మైళ్లు.

5. ధవళేశ్వరము ఆనకట్ట 1852 వ సంవత్సరములో ముగింపబడినది. దానికి సుమారు 10 లక్షలు రూపాయలు ఖర్చు అయినవి.

6. గన్నవరము నీటివంతెన (కాలువ-వంతెన) 1852 వ సంవత్సరములో కట్టబడినది. 5000 మంది పనివాండ్రు 4 నెలలు పనిచేసిరి. ఈ వంతెనమీదుగా గన్నవరము కాలువ నగరం ఖండములోనికి బోయి అక్కడ ఎన్నోవేల ఎకరముల పొలమును ఫలవంతముగ జేసినది. వంతెన పొడవు 750 గజ

ములు. అనగా క్రాంచెము తక్కువగ 3½ ఫర్లాంగులు. కాలువ వెడల్పు 23 అడుగులు. దానిలోతు 4 అడుగులు. వంతెన 48 స్తంభములమీద ఉన్నది.

7. అన్నంపల్లి కాలువ-వంతెన (అక్విడక్టు) 1929 వ సంవత్సరము జూన్ నెల 1 వ తేదీని తెరువబడినది. దీని పొడవు 317 గజములు. నీటితొట్టె 20 అడుగులు వెడల్పు, లోతు 4½ అడుగులు. వంతెనకు 26 స్తంభములు ఉన్నవి. నీటితొట్టె గుండా వచ్చు కాలువ పోలవరం లంకలో ప్రవేశించి, అక్కడ 18,000 ఎకరముల పొలమునకు నీటివసతిని కలుగజేయును. ఈ నీటివంతెన కట్టుటకు సుమారు 12 లక్షల రూపాయిలు ఖర్చైనవి.

8. గోదావరి రైలువంతెన 1900 వ సంవత్సరములో కట్టబడినది. దాని పొడవు 1½ మైళ్ళు. దానికి 56 స్తంభములు కలవు. దానిని కట్టుటకు ఎన్నో లక్షల రూపాయిలు ఖర్చు అయినవి.

9. లింగంపర్తి చెఱువుక్రింద 4690 ఎకరములును, కొత్తపల్లి చెఱువుక్రింద 970, కాపవరం చెఱువుక్రింద 823 గణపవరం చెఱువు క్రింద 686 ఎకరములును పండుచున్నవి.

3వ అనుబంధము.

వరుస నెం.	తాలూకా.	గ్రామముల సంఖ్య.	జనసంఖ్య (వేలలో)
1	కాకినాడ తాలూకా.	102	229 వేలు
2	అమలాపురము తాలూకా.	117	227 వేలు
3	రాజోలు తాలూకా.	105	227 వేలు
4	రామచంద్రపురము తాలూకా.	117	256 వేలు
5	రాజమహేంద్రవరము తాలూకా	92	186 వేలు
6	పెద్దాపురము తాలూకా.	220	182 వేలు
7	పిఠాపురం (డివిజను) తాలూకా.	52	93 వేలు
8	తుని తాలూకా.	50	71 వేలు
9	భద్రాచలము తాలూకా.	323 చాలవరకు చిన్నపల్లెలు.	50 వేలు
10	నూగూరు తాలూకా.	116 చిన్నపల్లెలు.	20 వేలు
11	ఎల్లవరము డివిజను.	323 చిన్నపల్లెలు.	38 వేలు
12	చోడవరము తాలూకా.	230 చిన్నపల్లెలు	28 వేలు
13	పోలవరము తాలూకా.	122 చాలవరకు చిన్నపల్లెలు.	67 వేలు
	మొత్తము	1969	1674 వేలు
	రమారమి	2000	17 లక్షలు.

ఆంధ్రకథావాచకములు.

బూరుగుల పూర్ణయ్యశర్మ గారిచే

మొదటితరగతి ... 0-1-6
రెండవతరగతి ... 0-1-6
మూడవతరగతి ... 0-2-0
నాల్గవతరగతి ... 0-2-0
ఐదవతరగతి ... 0-2-0
ఆరవతరగతి ... 0-3-0
ఏడవతరగతి ... 0-4-0
ఎనిమిదవతరగతి ... 0-4-0

బాలగీతాంజలి.

కేశవరపు రామకృష్ణశాస్త్రి గారిచే

మొదటితరగతి ... 0-2-0
రెండవతరగతి ... 0-2-0
మూడవతరగతి ... 0-2-6

ప్రపంచజ్ఞానవాచకములు.

జి. వి. రామమూర్తి గారిచే

రెండవతరగతి ... 0-3-0
మూడవతరగతి ... 0-4-0
నాల్గవతరగతి ... 0-5-0
ఐదవతరగతి ... 0-6-0

గణితదీపికలు.

జోస్యుల సీతారామసోమయాజులు

మొదటితరగతి ... 0-4-0
రెండవ తరగతి ... 0-6-0
మూడవతరగతి ... 0-8-0

నీతికథావాచకములు.

విద్వాన్ చెమ్మాని వెంకటకృష్ణయ్య
కొప్పర్తి నారాయణమూర్తి
బి. ఏ., ఎల్. టి., గార్లచే

మొదటితరగతి ... 0-1-6
రెండవ తరగతి ... 0-1-0
మూడవ తరగతి ... 0-1-6
నాల్గవతరగతి ... 0-2-0
ఐదవతరగతి ... 0-2-0

ఆంధ్రదేశచరిత్రకథలు.

బి. శ్రీనివాసరావు
ఎం. ఏ. ఎల్. టి., గారిచే

నాల్గవతరగతి ... 0-4-0
ఐదవతరగతి ... 0-5-0

హిందూదేశచరిత్రములు.

మొదటిభాగము ... 0-8-0
రెండవభాగము ... 0-10-0
మూడవభాగము ... 0-12-0
కావ్యసంగ్రహము ... 0-12-0

కావ్యసంగ్రహము.

(అడిదం రామారావు పంతులు గారిచే)

మొదటిభాగము ... 0-6-0
రెండవభాగము ... 0-8-0

జిల్లాభూగోళములు.

గంజాము జిల్లా ... 0-4-0
విశాఖపట్టణం జిల్లా ... 0-4-0
తూర్పుగోదావరిజిల్లా ... 0-4-0
పశ్చిమగోదావరిజిల్లా ... 0-4-0
కృష్ణాజిల్లా ... 0-4-0
గుంటూరుజిల్లా ... 0-4-0
నెల్లూరుజిల్లా ... 0-4-0
కర్నూలుజిల్లా ... 0-4-0
అనంతపురంజిల్లా ... 0-4-0

హిందూదేశ చరిత్రకథలు.

నాల్గవతరగతి ... 0-4-0
ఐదవతరగతి ... 0-5-0

వేంకటరామ్ అండ్ కో, హెడ్డాఫీసు:-ఏలూరు

ఆంధ్రవాచకములు.

అం. జయరామారావుపంతులు, బి.ఎ.ఎల్.టి. వగైరాలచే

మొదటితరగతి	...	0-2-6
రెండవతరగతి	...	0-3-0
మూడవతరగతి	...	0-4-0
నాల్గవతరగతి	...	0-5-0
ఐదవతరగతి	...	0-6-0
ఆరవతరగతి	...	0-7-0
ఏడవతరగతి	...	0-8-0
ఎనిమిదవతరగతి	...	0 8 0

పురాణవాచకములు.

విద్వాన్ గ. సోమన్న, భోగరాజు నారాయణమూర్తి గార్లచే

మొదటితరగతి	...	0 2 6
రెండవతరగతి	...	0 3 0
మూడవతరగతి	...	0 4 0
నాల్గవతరగతి	...	0-5-0
ఐదవతరగతి	...	0-6-0

నాటకకథావాచకములు.

శ్రీ. వీరమల్లయ్య, కొప్పర్తి నారాయణమూర్తి బి.ఎ. ఎల్.టి. గార్లచే

మొదటితరగతి	...	0 2 0
రెండవతరగతి	...	0 2 6
మూడవతరగతి	...	0 3 0
నాల్గవతరగతి	...	0 4 0
ఐదవతరగతి	..	0 5 0

సృష్టిపరిశీలనావాచకములు.

రెండవతరగతి	...	0 3 0
మూడవతరగతి	...	0 4 0
నాల్గవతరగతి	...	0 5 0
ఐదవతరగతి	...	0 6 0

సివిక్సు వాచకములు.

జె. వి. రామమూర్తిపంతులు గారిచే

రెండవతరగతి	...	0-2-6
మూడవతరగతి	...	0-3-0
నాల్గవతరగతి	...	0-5-0
ఐదవతరగతి	...	0-6-0

భారతనాయకులు.

శ్రీమతి కోకా కృష్ణవేణమ్మ గారిచే

మొదటితరగతి	...	0-2-0
రెండవతరగతి	...	0-2-0
మూడవతరగతి	...	0 3 0
నాల్గవతరగతి	...	0 4 0
ఐదవతరగతి	...	0 4 0
ఆరవతరగతి	...	0 4 0
ఏడవతరగతి	...	0 5 0
ఎనిమిదవతరగతి	...	0 6 0

శాస్త్రవాచకములు.

చావలిసూర్యప్రకాశరావు గారిచే

మొదటితరగతి	...	0 2 0
రెండవతరగతి	...	0 3 0
మూడవతరగతి	...	0 4 0
నాల్గవతరగతి	...	0 4 0
ఐదవతరగతి	...	0 5 0
ఆరవతరగతి	...	0 6 0
ఏడవతరగతి	...	0 8 0

గణితచంద్రికలు.

యస్. రంగారావు, బి.ఏ.ఎల్.టి. గారిచే

మొదటితరగతి	...	0 4 0
రెండవతరగతి	...	0 6 0
మూడవతరగతి	...	0 8 0
నాల్గవతరగతి	...	0 10 0
ఐదవతరగతి	...	0 12 0

వేంకటరామ్ అండ్ కో., హెడ్డాఫీసు:—ఏలూరు.

END OF TITLE